
ధర్మించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 197 | ది. 9-10-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి ప్రధానికి వివరించా : చంద్రబాబు

అమరావతి,అక్టోబరు 8 (వార్తాప్రభ) : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గడిచిన ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు రోజుల దిల్లీ పర్యటనకు నిన్న వెళ్లిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లలో కేంద్ర ప్రథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని ప్రధానికి వివరించానన్నారు. " స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి ప్రధానికి వివరించా. పోలవరం డయాఫ్రం వాల్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి. అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు వచ్చేలా చూడాలని కోరాం" అని చంద్రబాబు తెలిపారు.

విశాఖ రైల్వే జోన్ పనులకు త్వరలోనే శంకుస్థాపన

"రాష్ట్రంలోని జాతీయ రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రధానిని కోరాను. కేంద్రం నుంచి రావాల్సిన గ్యాస్ రాయితీ గురించి వివరించాను. డిసెంబరు నుంచి అమరావతిలో రోడ్లు, ఇతర నిర్మాణాలు ప్రారంభమవుతాయి. విశాఖ రైల్వే జోన్ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడాను. విశాఖ రైల్వే జోన్‌కు భూమి ఇవ్వలేక ఐదేళ్లు కాలయాపన చేశారు. మేం వచ్చాక విశాఖ రైల్వే జోన్‌కు భూమి కేటాయించాం. విశాఖ రైల్వే జోన్ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తారు. రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఫోర్ లైన్లు వేయాలని రైల్వే మంత్రిని కోరాను. అమరావతి నుంచి విజయవాడ రైల్వే లైను కోరాం. మచిలీపట్నం నుంచి రేపల్లెకు రైల్వే లైన్ కనెక్ట్ చేయాలని కోరాం. నరసాపురం- మచిలీపట్నం, రేపల్లె-బాపట్ల లైన్లు ఇవ్వాలని కోరాం.

2027లోగా బుల్లెట్ రైలు పనులు ప్రారంభం కావొచ్చు!

సౌత్‌ఇండియాలో నాలుగు ముఖ్యమైన నగరాలను (హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగళూరు) అనుసంధానం చేసేలా బుల్లెట్ రైలు నడపేలా చర్యలు తీసుకోవాలని కోరాం. ఈ నాలుగు ఎకానమిక్ హబ్‌లను కవర్ చేస్తూ బుల్లెట్ రైలు పెడితే ఆర్థికపరమైన కార్యాలాపాలు మరింతగా పెరుగుతాయని చెప్పాం. ఆలోచిస్తామని చెప్పారు. 2027 నాటికి పనులు ప్రారంభం కావొచ్చు. నడికుడి- శ్రీకాళహస్తి, కోటిపల్లి-నరసాపురం మధ్య రైల్వే లైన్లు ఇవ్వాలని కోరాం. కొన్ని రైల్వే లైన్లకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు.. దానిపై చర్చిస్తాం. రాష్ట్రంలో రూ.75 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయి. ఐటీ లిటరసీ, డిజిటల్ హబ్ పెట్టాలని కేంద్రాన్ని కోరాం. డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరాం. వచ్చే అవకాశం ఉంది. ఏఐ సాయంతో వచ్చే స్టార్టప్‌లను మరింత ప్రోత్సహిస్తాం. క్లౌడ్‌లో ఉన్న నాలెడ్జ్‌ను పూర్తిగా వినియోగించుకుంటాం.

హైదరాబాద్-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రోడ్డు కోసం ప్రతిపాదన

భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే బీచ్ రోడ్డును విస్తరిస్తాం. విమానాశ్రయానికి హైవే, బీచ్‌రోడ్డు, మెట్రో ద్వారా రాకపోకలు సాగించే విధంగా అభివృద్ధి చేస్తాం. సివిల్ ఏవియేషన్ వర్సిటీ ఏర్పాటు చేసే యోచన ఉంది. హైదరాబాద్ నుంచి మచిలీపట్నంకు ఎక్స్‌ప్రెస్ రోడ్డు ప్రతిపాదించాం. కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారు" అని చంద్రబాబు వివరించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌పైనా చర్చించాం

గిరిజన వర్సిటీని సాలూరులోనే కొనసాగిస్తామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. దానిని మార్చే ఉద్దేశం లేదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి కేంద్ర మంత్రి కుమారస్వామితో మాట్లాడానని, ఈ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపాలని కోరానని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్.. ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమన్న సంగతిని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

తెలంగాణ లో కుల గణన విధివిధానాల పై కసరత్తు

● నెల రోజుల్లోపు కుల గణన పూర్తి చేసేయోచన ● 2-3 రోజుల్లో ప్రభుత్వం కీలక భేటీ

హైదరాబాద్,అక్టోబరు 8 (వార్తాప్రభ) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేయడానికి వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. కుల గణన పై షెడ్యూల్ ఖరారు చేయడానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సెక్రటేరియట్ లోని వారి ఛాంబర్ లో కీలక సమావేశం జరిగింది. సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో పాటు ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి,బీసీ కమిషన్ సభ్యులు , సభ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం బీసీల్లో రిజర్వేషన్స్ ఖరారు చేయడానికి బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఇప్పటికే కుల గణన కోసం అసెంబ్లీలో ,క్యాబినెట్ లో కూడా తీర్మానం చేసింది. అయితే కుల గణన ఎలా చేయాలి అనే దానిపై అధికారులతో చర్చించారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో చేసిన కుల గణన పై అధ్యయనం చేశారు. కర్ణాటక , బీహార్, ఆంధ్రప్రదేశ్ లో చేసిన కుల గణన పై సమావేశంలో చర్చించారు. కర్ణాటక లో బీసీ కమిషన్ చేసిన సర్వే , బీహార్ లో జీఏడి ద్వారా చేసిన సర్వే , ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ రాజ్ ద్వారా సర్వే చేసిన అంశాల పై చర్చించారు. అక్కడ డోర్ టూ డోర్ పూర్తి స్థాయి సర్వే నిర్వహించారు. ఇందులో మూడు రాష్ట్రాల్లో చేసిన బెస్ట్ పాలసీ నీ తీసుకొని ఇక్కడ అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మరోవైపు ఎస్సి వర్గీకరణ కు సుప్రింకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం ప్రభుత్వం వర్గీకరణ మీద సబ్ కమిటీ సమావేశాలు కొనసాగుతుండటంతో కుల గణన సర్వే నివేదిక ఎస్సి వర్గీకరణ కు కూడా అవసరం ఉంటుంది కాబట్టి పూర్తి స్థాయి కులాల గణన చేసి వారికి అవసరమైన డేటా

తీసుకునేలా చేసే అంశం పై చర్చించారు. రిపోర్ట్ పారదర్శకంగా ఉండడానికి ఇరు శాఖలకు సంబంధం లేకుండా కుల గణన జీఏడీ లేదా పంచాయతీ రాజ్ , రెవెన్యూ లో దేని ద్వారా చెపించాలనే దానిపై రెండు రోజుల్లో సీనియర్ మంత్రులతో ప్రభుత్వం కీలక సమావేశం ఏర్పాటు చేయనుందని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కుల గణన కు సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో మానిటరింగ్ చేసేలా చూడాలని సూచించారు. కుల గణన ప్రారంభమై నెల రోజుల్లో పూర్తి చేయాలని సమావేశం లో నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ,కమిషన్ సభ్యులు , బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం,పంచాయతీ రాజ్ సెక్రటరీ లోకేష్ కుమార్ , కమిషనర్ అనితా రామచంద్రన్ ,బీసీ కమిషనర్ బాల మాయాదేవి , లా సెక్రటరీ రాజశేఖర్ ఇతర ముఖ్య అధికారులు.

"పల్లె పండుగ - పంచాయతీ" వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్

● జిల్లాలో పల్లె పండగ- పంచాయతీ వారోత్సవాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం....కలెక్టర్ డా. జి సృజన

విజయవాడ, అక్టోబరు 8 (వార్తాప్రభ) : పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం ఉదయం అమరావతి సచివాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఈ నెల 14 నుండి 20 వరకు జిల్లాలలో నిర్వహించే పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డా. జి సృజన, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత, ఆర్ అండ్ బి ఎస్ఈ మరియు సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. గత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,325 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి తీర్మా నాలు చేయించిన పనులకు కలెక్టర్లే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని, అన్ని పనులు 14 నుంచి వారం రోజుల వ్యవధిలో శంకు స్థాపనలు నిర్వహించి, సంక్రాంతి లోగా పనులు పూర్తి చేయించాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.2,500 కోట్లతో దాదాపు 20వేల పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

జిల్లాలో 90 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, గోకులాల నిర్మాణ పనులు -జిల్లా కలెక్టర్ జి సృజన

జిల్లాలో పల్లె పండగ- పంచాయతీ వారోత్సవాలను నిర్వహించేందుకు పూర్తి సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. జిల్లాలో భూమి పూజ నిర్వహించవలసిన అన్ని పనులను గుర్తించామని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించి ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీలకు సంబందించిన సమాచార బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి పంచాయతీలో సి.సి. రోడ్లు, బి.టి రోడ్లు గుర్తించిన పనులకు ఒక్కొక్క మండలానికి 5 కోట్లు చొప్పున 16 మండలాలకు రూ80 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వీటితోపాటు ఒక్కొక్క మండలానికి 25 చొప్పున 16 మండలాలలో మొత్తం 400 గోకుల నిర్మాణానికి 10 కోట్ల కోట్లతో శంకుస్థాపన నిర్వహించి సంక్రాంతి లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి తెలిపారు.. ప్రతి పంచాయతీ కవర్ అయ్యే విధంగా అనిమల్ షెల్టర్స్(గోకులాలు) మంజూరు చేయడం జరిగిందన్నారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్ అందుబాటులో ఉందని తెలిపారు.

సాగునీటి సంఘాలకు ఎన్నికల నగారా

● జిల్లాల కలెక్టర్లు సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి ● 40 రోజుల్లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళికలు ● శాంతి యుతంగా ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలి

● జిల్లాల కలెక్టర్లు,ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి,అక్టోబరు 8 (వార్తాప్రభ) : ఈనెల 16వ తేదీ నుండి సాగు నీటి సంఘాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని, 40 రోజుల్లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లాల కలెక్టర్లకు సూచించారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.అమరావతి సచివాలయంలో జిల్లాల కలెక్టర్లు,ఇరిగేషన్ శాఖ సిఈలు,ఎస్ఈ ల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఇరిగే షన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కాడా కమీషనర్ రామ సుందర రెడ్డి,ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాటి ఎన్టీఆర్ హయాం నుండి చంద్రబాబు నాయుడి వరకు సాగు నీటి రంగంపై ఎక్కువ ఆశక్తి అని అందుకే ఈ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.కానీ గత అయిదేళ్ళ పాలనలో సాగు నీటి వ్యవస్థలకు సరైన కేటాయింపులు లేక సాగు నీటి సరఫరా,మురుగు నీటి పారుదల వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని,కనీస పర్యవేక్షణ లేకపోవడంతో సిల్ట్,పూడికతీత,తూటకూర తొలగింపు పనులు చేయకపోవడంతో చివరి పొలాలకు సాగు నీరు అందని పరిస్థితి ఉండేది.అంతేకాకుండా చిన్న పాటి వర్షాలకు సైతం వేల ఎకరాలు నీట మునిగి జలాశయాలుగా తయారయ్యేవి.సాగు నీటి రంగంలో కనీసం జవాబుదారీతనం,పారదర్శకత లోపించాయని,రైతుల భాగస్వామ్యం లేదని,గత ప్రభుత్వం సాగు నీటి సంఘాల రద్దు చేయడం అంటే రైతులు లేని వ్యవసాయం లాంటిదే అని అన్నారు మంత్రి నిమ్మల.సాగు నీటి వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించాలనే ముఖ్యమంత్రి సంకల్పం మేరకు,రాష్ట్రంలోని 6219 సాగు నీటి సంఘాలకు,252 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు,56 ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని అన్నారు. లోకలైజేషన్ పూర్తయిన కొత్త ప్రాజెక్టులు ఏమైనా ఉంటే

వెంటనే కాడా కమీషనర్ కు ప్రతిపాదనలు పంపాలని,కొత్త జిల్లాల ప్రకారమే ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు.నీటి పారుదల శాఖ ద్వారా విస్తీర్ణాన్ని నిర్ణయించాల్సి ఉందని,పునర్విభజన పూర్తయిన తరువాత రెవిన్యూ శాఖ ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తుందని,సిసిఆర్సీ కార్డులు ఉన్న కౌలుదారులను కూడా ఓటర్ల జాబితాలో చేర్చాలని లేని పక్షంలో ఒరిజినల్ పట్టాదారు ఓటరుగా నమోదు అవుతారని అన్నారు.ముందస్తుగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాలని,ఇలా అన్ని జిల్లాల్లో ఎటువంటి గొడవలూ లేకుండా సాగు నీటి సంఘాల ఎన్నికలు జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని,ఇప్పటి నుండే కలెక్టర్లు అన్ని ఏర్పాట్లూ చేసుకుంటూ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని సూచించారు మంత్రి నిమ్మల రామానాయుడు.

శాప్ లో విప్లవాత్మక మార్పులు

● క్రీడారంగంలో పీపీపీ విధానంపై ప్రత్యేక దృష్టి

● తిరుపతి జిల్లా కలెక్టర్ తో శాప్ ఛైర్మన్ సమీక్ష

తిరుపతి,అక్టోబరు 8 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) క్రీడారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తుందని ఏపీ శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతి కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ ను తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ తో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు కలెక్టరేట్లో మంగళవారం

మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని క్రీడారంగంపై కలెక్టర్ తో సమీక్షించారు. ముందుగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ క్రీడారంగంలో

- 8లో

సీనియర్ ఐపీఎస్, డిజి ర్యాంక్ అధికారి సునీల్ కుమార్ పై వేటు

అమరావతి,అక్టోబరు 8 (వార్తాప్రభ) : డిజి ర్యాంక్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై ప్రభుత్వం వేటు వేసింది సాధారణ పరిపాలనశాఖ. అఖిల భారత సర్వీసు నిబంధనలు 1969 ప్రకారం వాటిని ఉల్లంఘించినందుకు ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలను తీసుకుంటూ జీవో ఆర్టి నెం 1695 జారీచేసింది. అయితే ప్రస్తుతం ప్రభుత్వ వెబ్‌సైట్ లో ఈ ఉత్తర్వులను కాన్ఫిడెన్షియల్ క్రింద అప్‌లోడ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్‌గా పనిచేసిన సునీల్ కుమార్ పై గుంటూరు జిల్లా నగరపాలెం పోలీస్‌స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన విషయం విదితమే. మరి కొందరు ఐఏఎస్, ఐపీఎస్ లపై కూడా కఠిన చర్యలకు అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాల సమాచారం.

పర్యాటకుల, పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ఆవిష్కరిస్తాం

● రండి.. కొత్త ప్రదేశాలను చుట్టేసి, కొత్త అనుభూతులు, సరికొత్త అనుభవాలు పోగేసుకొండి ● పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ అనువైన రాష్ట్రం ● రాష్ట్ర పర్యాటకంపై అంతర్జాతీయ స్థాయి ప్రచారం ● పర్యాటక, వ్యాపార రంగాల్లో తెలంగాణ సామర్థ్యాన్ని తెలియజేయడానికి ఇదో మంచి వేదిక ● లాస్ ఏంజెల్స్ లో తెలంగాణ టూరిజం రోడ్ షోలో మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,అక్టోబరు 8 (వార్తాప్రభ) : సీయం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు.. ఘనమైన తెలంగాణ చరిత్ర, సంస్కృతి, వారసత్వం కేంద్రంగా పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి మౌలిక వసతుల కల్పనతో ముందుకెళుతున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు, వారసత్వాన్ని కాపాడుకునేందుకు.. నూతన పర్యాటక విధానాన్ని రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణకు పర్యాటకులను ఆకర్శించడం, పర్యాటకుల, ప్రపంచ పెట్టుబడిదారుల గమ్యస్థానంగా తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు.. లాస్ ఎంజెల్స్ లోని డబుల్ ట్రీ హోటల్‌లో నిర్వహించిన తెలంగాణ టూరిజం రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు (NRIs), విదేశీ ప్రతినిధులు, పర్యాటకులు, అక్కడి అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయం, ఆధునికత రెండింటి కలబోత తెలంగాణ అని అభివర్ణించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, వారసత్వ

సంపద, సహజమైన ప్రకృతి అందాలు, కనువిందు చేసే జలపాతాలు, నదులు, సెలయేర్లు, దేవాలయాలు, తెలంగాణ జానపద కళలు, ఎకో టూరిజం, మెడికల్ టూరిజం, బతుకమ్మ పండుగ గొప్పతనం, పెట్టుబడుల అవకాశాలను మంత్రి హైలైట్ చేశారు. రాష్ట్ర ప్రజల సాంస్కృతిక జీవన విధానాలు, ఆతిథ్య సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, పండుగలు పర్యాటకుల మనసులను దోచుకుంటాయని, కొత్త ప్రదేశాలను చుట్టేసి, కొత్త అనుభూతులు, సరికొత్త అనుభవాలు పోగేసుకోవాలని అంతర్జాతీయ పర్యాటకులకు తెలంగాణ రాష్ట్రానికి ఆహ్వానం పలికారు. అలాగే పర్యాటకంతో పాటు తెలంగాణలో పెరుగుతున్న పెట్టుబడుల అవకాశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ నగరం దేశంలో మినీ ఇండియా గా ప్రసిద్ధి పొందిందని, ఆ నగరం ప్రపంచ స్థాయి ఐటీ, ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలకు కేంద్ర బిందువుగా ఎదిగిందని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ (భవిష్యత్తు నగరం) ప్రాజెక్ట్ గురించి పరిచయం చేస్తూ, ఈ ప్రాజెక్ట్ ద్వారా IT, హెల్త్ కేర్, ఫార్మాస్యూటికల్ పరిశ్రమల్లో అద్భుతమైన పెట్టుబడులు కల్పించుకోవచ్చని తెలిపారు.

దస్తావేజు పోయినది

విజయవాడ అర్బన్, రామకృష్ణాపురం, అద్దంకి శ్రీరామమూర్తి రోడ్డు, డోరు నెం.42-4-101 కాపురస్తుడు కొమ్ము సుబ్రహ్మణ్యశాస్త్రి గారి కుమారుడు కొమ్ము వెంకట శ్రీరామకృష్ణ అను నా పేరిట మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, దస్తావేజు నెం.96/1983రుగా రిజిష్ట్రీ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజుతోపాటు పలు కాగితములు, పెన్‌డ్రైవ్‌లు, కంప్యూటర్ హార్డ్‌డిస్క్, 10వ తరగతి సర్టిఫికెట్లు మొదలైన ముఖ్యమైనవి గత నెలలో వచ్చిన బుడమేరు వరదలలో నీటిలో కొట్టుకుపోయినది. పరిసర ప్రాంతంలో వెదకిననూ యిప్పటివరకు దొరకలేదు. కావున సదరు దస్తావేజును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు, లావాదేవీలు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ దస్తావేజు దొరికిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని తెలియజేయడమైనది. సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9347755667

వార్తాప్రభ - పంచాంగం

9-10-2024 మంగళవారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం,
వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం.
ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : షష్ఠి ప. 12.15 వరకు
నక్షత్రం : మూల తె. 5.15 వరకు
వర్జ్యం : ప.12.38 నుండి 2.19 వరకు
రా.3.35 నుండి 5.15 వరకు
దుర్ముహూర్తం : ప. 11.26 నుండి 12.13 వరకు
రాహుకాలం : మ.11.50 నుండి 1.18 వరకు
మంచి సమయం : ఉ.6.30 నుండి 8.40 వరకు
సూర్యోదయం : 5.55 కి
సూర్యాస్తమయం : 5.45 కి

వేద పాఠశాలలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు

ఆగిరిపల్లి,అక్టోబరు 8 (వార్తాప్రభ) : స్థానిక వేద శాస్త్ర పాఠశాలలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు పాఠశాల కార్యదర్శి సూరిశర్మ నేతృత్వంలో వేద శాస్త్ర పాఠశాల అధ్యాపకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం కనకదుర్గమ్మ అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమివ్వ గా, వేద అధ్యాపకులు, వేద విద్యార్థులు చండీ హోమం, కుంకుమ పూజ నిర్వహించారు. వేద శాస్త్ర పాఠశాలలో నవరాత్రుల మహోత్సవాలకు విచ్చేసే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తూ, ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అడుసుమిల్లి కుటుంబ సభ్యులకు వైయస్ జగన్ పరామర్శ..

విజయవాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : ఇటీవల కన్నుమూసిన మాజీ ఎమ్మెల్యే అడుసుమిల్లి జయప్రకాష్ కుటుంబ సభ్యులను మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పరామర్శించారు. విజయవాడ మొగల్రాజపురంలోని జయప్రకాష్ నివాసానికి వెళ్ళిన వైయస్ జగన్, ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించారు. అడుసుమిల్లి కుటుంబ సభ్యులతోనూ ఆయన మాట్లాడారు. మాజీ శాసన సభ్యుడిగా, రాజకీయ విశ్లేషకుడిగా జయప్రకాష్ తనదైన ముద్ర వేసుకున్నారని ఈ సందర్భంగా వైయస్ జగన్ స్మరించారు. జయప్రకాష్ కుమారుడు తిరుమలేష్‌తో పాటు, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆయన, జయప్రకాష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

విశ్రాంత డిజిపి మాలకొండయ్యకు మాతృ వియోగం

- **ముగిసిన అంత్యక్రియలు**

గుంటూరు,అక్టోబరు 8 (వార్తాప్రభ) : విశ్రాంత డిజిపి, ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.మాలకొండయ్య మాతృమూర్తి, ప్రకాశం జిల్లా వాసి శ్రీమతి రుక్మిణమ్మ (92) మంగళగిరిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోవ–ారం పరమపదించారు. ఆమెకు కుమారుడు మాలకొండయ్య, ఓ కుమార్తె సంతానం. మంగళవారం ఉదయం గుంటూరు కొరిటెపాడు మహాప్రస్థానంలో రుక్మిణమ్మ భౌతికకాయానికి అంత్యక్రియలు జరిగాయి. రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ, ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, పోలీసు శాఖ విశ్రాంత ఉన్నతాధికారులు మేకా రమేష్ కుమార్, మధుసూదనరావు, తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాలకొండయ్యను పరామర్శించారు. పలు రంగాలకు చెందిన ప్రముఖులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పలువురు ఫోన్ ద్వారా మాలకొండయ్యను పరామర్శించారు.

కేంద్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే!

- **కేంద్ర మాజీ మంత్రి పళ్ళంరాజు**
- **ఘనంగా కాంగ్రెస్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం**

కాకినాడ, అక్టోబరు 8 (వార్తాప్రభ) : దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి దేశ ప్రజల్లో మరింత జనాధారణ పెరిగిందని జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి దేశ ప్రజలకు ప్రజా పాలన అందించి దేశాన్ని సురక్షితంగా ఉంచుతుందని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు, కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజు చెప్పారు. మంగళవారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన నేతల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పళ్ళంరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి కాలయాపన చేస్తుందన్నారు. నిరుద్యోగం, అవినీతి విలయతాండవం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సుస్థిర పాలన కాంగ్రెస్ పార్టీ ద్వారా సాధ్యమవుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అన్ని రాష్ట్రాల్లో వేగంగా పుంజుకుంటుందన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మట్టా శివప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నక్కా సురేష్, ప్రధాన కార్యదర్శిగా మల్లిపూడి రాంబాబులతో పాటు కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా మాదేపల్లి చిట్టిబాబు, కాకినాడ నగర అధ్యక్షులుగా చెక్కా నూకరాజులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సంతోషంగా ఉండేవారని ప్రస్తుతం వారు చాలా రకాల ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం తెచ్చే విధంగా తామంతా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు టీకే విశ్వేశ్వరరెడ్డి, మస్తాన్ వలీ, బండారు జయప్రకాష్, పోలిశెట్టి శీను, పీరా సురేష్, మారోతి శివ గణేష్, నీరుకొండ సత్యనారాయణ, పిల్లి సత్యలక్ష్మి, తుమ్మల దొరబాబు, అయితాబత్తుల సుభాషిని, కామన ప్రభాకర రావు, పబ్బినీడి కృష్ణ, దాట్ల గాంధీ రాజు, తాళ్లూరు రాజు, ఆకుల లలిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన నాయకులను వారి అభిమానులు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో సత్కరించారు.

ప్రవచనాలు నెరవేర్చబడుతున్నాయి..

- **సివైఎఫ్ యువజన మహోత్సవాల్లో**
- **ప్రపంచ సువార్త గాయకులు రెవ.జాన్ జబరాజ్**

కాకినాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : లోకమంతా నిన్ను విడిచినా దేవుడు నీకు తోడుగా ఉంటాడని చెప్పిన ప్రవచనాలు నెరవేరిందని చరిత్ర చెప్పిందని ప్రపంచ సువార్త గాయకులు రెవ. జాన్ జబరాజ్ తెలిపారు.స్థానిక ఫెబిన్ కన్వెన్షన్ లో సోమవారంతో సి.వై.ఎఫ్ యువజన మహోత్సవాలు "సెల్ టు హెల్" రెండవ రోజు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోయంబత్తూర్ కు చెందిన ప్రపంచ సువార్త గాయకులు రెవ. జాన్ జబరాజ్, రెవ. స్టీవెన్,రెవ.దీవెన కుమార్,బ్రదర్ అంకిత్ రెడ్డి, పి.ఎన్ రాజు వాక్య సందేశాన్ని అందించగా ఇచ్చాపురం వెంకటేశ్వర రావు, సి వై. ఎఫ్ నాయకులు వారి అనుబంధాన్ని పంచుకున్నారు. క్వీని విక్టోరియా, రాజ్ స్టీఫెన్ శక్తివంతమైన ఆరాధన చేసింది.రేస్ ఆఫ్ పీస్ వర్షిప్ సెంటర్ యూత్ వారు ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ, కర్ణాటక,తమిళనాడుతో సహా రాష్ట్రంలో వున్న వివిధ జిల్లాల నుండి పెద్దయెత్తున యువతీ యువకులు పాల్గొన్నారు.

బాపులపాడు లో శివాలయం కు రెండు లక్షలు విరాళం అందించిన కాకాని బాబు అరుణ

హనుమాన్ జంక్షన్,అక్టోబరు 8 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో శరవేగంగా నిర్మాణమవుతున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దేవస్థానం కు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు, బాపులపాడు మాజీ సర్పంచ్ కాకాని అరుణ దంపతులు మంగళవారం 2,00,000. లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ మొత్తాన్ని చెక్ రూపంలో నిర్మాణ కమిటీ చైర్మన్ గూడవల్లి వెంకట దుర్గా వర ప్రసాద్ (చిన్నా) గొట్టిపాటి రాంబాబు , వీరమాచినేని నాగయ్య , తమిరి రమేష్ చేతులకు నిర్మాణ ప్రదేశంలో అందించారు. గత ఆరు నెలల కాలంలో శంఖుస్థాపన చేసిన శివాలయం నిర్మాణం నిర్విఘ్నంగా నిరాటంకంగా కొనసాగుతూ నవంబర్ 20 వ తేదీన ప్రతిష్ట జరగనుంది. దాత దానశీలురు కాకాని బాబు మాట్లాడుతూ బాపులపాడు గ్రామంలో శివాలయం నిర్మించాలన్న ఆలోచన రావటం ఆచరణలో పెట్టడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ నిర్మాణ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. కాకాని బాబు తండ్రి కాకాని ఉమామహేశ్వరావు భాగస్వామ్యం తో నూజివీడు రోడ్ లో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మించగా ఆ దేవాలయానికి కాకాని బాబు ఫౌండర్ ట్రస్టీ గా ఉన్నారు. అలాగే ఏలూరు రోడ్ లోని తిమ్మనీడు గ్రామంలో కోదండ రామాలయం నిర్మించారు. అనేక దేవాలయాలకు విరాళం అందించిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు కాకాని బాబు అరుణ దంపతులు. ఆధ్యాత్మికత మరింత అభివృద్ధి చెందాలని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో ఉచితంగా ప్రతినెలలో రెండుసార్లు ప్రత్యేక పూజలు గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. శివాలయానికి 2 లక్షల రూపాయలు విరాళం అందించిన కాకాని బాబు అరుణ దంపతులను పలువురు అభినందిస్తున్నారు.

నాడు - నేడు(మన బడి - మన భవిష్యత్)పనులను తక్షణమే పూర్తి చేయండి

- **20 శాతం లోపు పెండింగ్ పనులు ఉన్న వాటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకోండి**
- **ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి**

విజయవాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : గత ప్రభుత్వ హయాంలో పాఠశాల భవనాలు మరియు ఇతర అవసరాల కోసం నాడు నేడు పేరుతో(ప్రస్తుతం మన బడి మన భవిష్యత్)భవనాలు నిర్మాణం 80 శాతం పైగా పూర్తిచేసి నిధులు కొరత తో ఆగిపోయి ఉన్నాయని అసంపూర్తిగా ఉన్న భవనాలు నిరుపయోగంగా ఉండటం ఆ నిరుపయోగమైన భవనాల వద్ద పలు చోట్ల విద్యార్థులు ఆడుకుంటూ వివిధ కారణాలతో ప్రమాదాలలో చనిపోయటం కూడా చూసి ఉన్నామని తరగతి గదులు లేమి తో ఇబ్బంది పడుతున్న ఆ పాఠశాలలో నిధులను వెంటనే సమకూర్చి పనులు పూర్తయ్యాలా చూడాలని, విద్యార్థులు తరగతి గదులలో కూర్చునేల తగిన చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు ప్రభుత్వానికి ఓ ప్రకటన విజ్ఞప్తి చేశారు. కొన్ని పాఠశాలలో చాలా తక్కువ నిధులు లేమి తో పాఠశాల తరగతి గదులు నిర్మాణం ఆగిపోయిందని మరి కొన్ని పాఠశాలలో తలుపులు కిటికీలు మరియు పెయింటింగ్ వర్క్ ఆగిపోవడంతో గదులు నిరుపయోగంగా ఉన్నాయని ఇలాంటి చోట్లఅవసరమైన నిధులను ఏర్పాటు చేసి కాంట్రాక్టర్లతో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని పాఠశాలల్లో ఫ్యాన్లు, లైట్లు , పెనల్స్, ఎలక్ట్రికల్ సామాగ్రి అన్ని అందుబాటులో ఉన్న కేవలం ఐదు పది శాతం నిధులు కొరతతో 90 శాతం పైన పూర్తయిన తరగతి గదులు నిరుపయోగంగా ఉన్న విషయంపై తక్షణమే సమీక్ష చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కనకదుర్గమ్మ భక్తులకు కృష్ణా జిల్లా పోలీసు వారి వితరణ

గన్నవరం,అక్టోబరు 8 (వార్తాప్రభ) : దేవి నవరాత్రులలో భాగంగా కాలినడకన విజయవాడ దుర్గమ్మ తల్లి దర్శనానికి వెళుతున్న కనకదుర్గమ్మ తల్లి భక్తులకు కృష్ణా జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో అల్పాహారము త్రాగునీరు పండ్లు అందించడం జరిగింది. కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ ఆదేశాల మేరకు గన్నవరం డిఎస్పి చలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గన్నవరం యస్. ఐ. మురళీకృష్ణ, సీ ఐ శివ ప్రసాద్ లు దేవీ నవరాత్రుల సందర్భంగా దిగువ పరిసర ప్రాంతాల నుండి విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధికి కాలినడకన వెళుతున్న పాదచారులకు విశ్రాంతి శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సీతరంలో భక్తులు తీర్చుకునే ఏర్పాటులు చేసి, వారికి త్రాగునీరు, అల్పాహారము, పండ్లు మజ్జిగ అందజేయటం జరిగింది.... ఈ కార్యక్రమంలో గన్నవరం సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భావన్నారాయణ ఆలయ ఈఓగా లక్ష్మీనారాయణ బాధ్యతల స్వీకరణ



కాకినాడ రూరల్,అక్టోబరు 8 (వార్తాప్రభ) : కాకినాడ రూరల్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం సర్పవరంలోని శ్రీ భావన్నారాయణ స్వామి దేవస్థానం గ్రేడ్ వన్ కార్య నిర్వహణ అధికారిగా మాచిరాజు లక్ష్మీనారాయణ పదవి బాధ్యతలు స్వీకరించారు.నాలుగు రోజుల క్రితమే ఆయన ఆలయానికి వచ్చినప్పటికీ బదిలీ అయిన ఈఓ జొన్నాడ భీమశంకరం చార్జి ఇవ్వకపోవడంతో విధుల్లో చేరారు. అయ్యారు.భీమశంకరం కోటిపల్లి, శివల గ్రూపు దేవస్థానాలకు బదిలీ అయ్యారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ అర్చకుల ఆశీర్వచనాలు తీసుకున్న అనంతరం లక్ష్మీనారాయణ బాధ్యతలు చేపట్టారు. ఈ ఆలయం దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం అని స్వయంగా భావన్నారాయణుడు వెలిసిన మూర్తి, నారద మహర్షి ప్రతిష్టించిన భావన్నారాయణుడు, సర్పరాజు ప్రదర్శించిన మూడో భావనారాయణుడు ఇలా ముగ్గురు స్వాములు ఇక్కడ కొలువుతీరారని ఈ క్షేత్రానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొస్తానని లక్ష్మీనారాయణ తెలిపారు. ఆన్ లైన్ లో ప్రచారం చేయడం ద్వారా ఆలయ వైశిష్టతను భక్తులకు తెలియజేసే కార్యక్రమం చేపడతామన్నారు. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అర్చకుల సహాయ సహకారాలతో ఆలయాన్ని మరింత సుందరంగా,ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతానని లక్ష్మీనారాయణ తెలిపారు.నూతన ఈ ఓ లక్ష్మీనారాయణను ఆలయ అర్చకులు అదేవిధంగా మురుమళ్ళ దేవస్థానం వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసారు. భావన్నారాయణ స్వామి ఆలయంతో పాటు మురుమళ్ళ నిత్య కళ్యాణం పచ్చదనంగా ఉండే శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి ఆలయ ఈఓగా కూడా మాచిరాజు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని దాదాపు రూ. 10 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశారు.సప్త నదీ జలాల అభిషేకాలు,లక్ష రుద్రాక్షల అభిషేకాలు నిర్వహించి మురమళ్ళను దేశవ్యాప్తంగా ప్రముఖ శైవక్షేత్రంగా తీర్చిదిద్దారు. ఇదే స్థాయిలో ప్రముఖ వైష్ణవ క్షేత్రంగా సర్పవరాన్ని తీర్చిదిద్దుతానని అన్నారు.

జగమంతా కుటుంబం మనదే - ఎన్ఆర్ఐ గిరి

విస్సన్నపేట, అక్టోబరు 8 (వార్తాప్రభ) : జగమంత కుటుంబం మనదని అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ పుట్రెల మారెమ్మ తల్లి తల్లి ఆలయంలో ఎన్నారై గిరి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, ఎన్ టి వెంకటేశ్వరరావు ఏ ధనుంజయ్ బిజెపి నాయకుడు సిహెచ్ వేణ–ాబాబు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజా నవీన్ నాదెండ్ల నాగమణి సత్యనారాయణ దంపతులు టిడిపి నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు

మహాలక్ష్మి అమ్మవారిని రెండు లక్షల యాభై వేల రూపాయలతో ప్రత్యేక అలంకరణ

కంచికచర్ల,అక్టోబరు 8 (వార్తాప్రభ) : దసర నవరాత్రులలో భాగంగా కంచికచర్ల మండల పరిధిలోని పరిటాల గ్రామంలో స్థానిక కొత్తూరు సెంటర్ లో ఏర్పాటు చేసిన అమ్మ వారి మండపంలో మంగళవారం ఆరవ రోజు గ్రామ ప్రజల సహకారం తో మహాలక్ష్మి అమ్మవారిని రెండు లక్షల యాభై వేల రూపాయలతో అలంకరిచగా మహాలక్ష్మి అలంకరణలో అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. దసర నవరాత్రులలో భాగంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు, అర్చనలు గోత్రనామాలుతో పూజలు నిర్వహిస్తున్నామని, అమ్మవారి ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి నరసింహారావు, మాణిక్యల బ్రహ్మం, తోట జోజిబాబు, నర్ర గోపి, పురమా రామకృష్ణ సరిపెళ్ళ శ్రీనివాసరెడ్డి, రామిశెట్టి చందు, ఉడత సాగర్, రామిరెడ్డి,మున్నంగి శ్రీనివాసరెడ్డి కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

ఎం ఎల్ సి గా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపిస్తాం

ప్రతినబూనిన కూటమి నాయకులు

పెడన,అక్టోబరు 8 (వార్తాప్రభ) : కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ శాసనమండలి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించుకుంటామని కూటమి నాయకులు ప్రతిన బూనారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ మంగళవారం నాడు పెడన పట్నంలోని టిడిపి కార్యాలయానికి వచ్చారు.ఈ సందర్భంగా కూటమి నాయకులతో సమావేశం జరిగింది. కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ తెనాలిలో టిడిపి టికెట్ ను త్యాగం చేసిన రాజేంద్రప్రసాద్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాసు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారని ఈసారి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలన్నారు.ఓటర్ల నమోదు కు సచివాలయ ఉద్యోగులకు ఉపయోగించుకోవాలని కోరారు. 2021 అక్టోబర్ నాటికి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఓటర్లుగా అర్హులని తెలిపారు.శాసనమండలి సభ్యుడు పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం కౌన్సిల్లో కూటమికి మెజారిటీ అవసరం ఎంతైనా ఉందన్నారు. మరో రెండు రోజుల్లో కూటమి అభ్యర్థిగా ఆలపాటిని అధికారికంగా ప్రకటించనున్నారు అని చెప్పారు. గతంలో ఎమ్మెల్సీ ఓటర్ లిస్ట్ ఇప్పుడు పనికిరాదని కొత్తగా అర్హులైన ప్రతి ఒక్కరూ రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన నియోజకవర్గం నుంచి ఆలపాటికి భారీ మెజార్టీ వచ్చే విధంగా తాము చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకోసం ఓటర్ల నమోదు ప్రక్రియను వేగం చేస్తామన్నారు. అభ్యర్థి ఆలపాటి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో గాంధారి పుత్రులను ఓడించామని అదే ఉత్సాహంతో ఇప్పుడు శాసనమండలికి తనను గెలిపించాలని కోరారు. కౌన్సిల్లో గతంలో పెద్ద మనుషులు ఉండే వారని ఇప్పుడు రౌడీలు హంతకులు ఉంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ఈ ఎన్నిక యూనిట్ టెస్ట్ లాంటిదని చెప్పారు. జనవరి చివరిలో ఎన్నికలు ఉండొచ్చు అన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు బిజెపి సమన్వయకర్త పుప్పాల రామాంజనేయులు జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్ బాబు అబ్దుల్ ఖయ్యుమ్ (హన్ను)యక్కల శ్యామలయ్య కాసగాని శ్రీనివాసరావు కాగిత లక్ష్మి నాగేశ్వరావు కట్ట సతీష్ కూనపరెడ్డి వీరబాబు వరుడు రామకృష్ణ కూనపరెడ్డి రంగయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి విజేతలకు అభినందనలు

పోడూరు,అక్టోబరు 8 (వార్తాప్రభ) : 'వరల్డ్ స్పేస్ వీక్' సందర్భంగా భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం(ఇస్రో) వారు భీమవరం విష్ణు విద్యా సంస్థలలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్రలేఖనం విభాగంలో ప్రైవేటు పాఠశాల విద్యార్థుల తో పోటీపడి పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినులు రాపాక అమృత వర్షిణి (ద్వితీయ స్థానం),గుడాల టాబు శ్రీలక్ష్మి (తృతీయ స్థానం)లో నిలిచి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఇస్రో జనరల్ మేనేజర్ యం.ప్రసాద్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను, విద్యార్థులకు తర్ఫీదు నిచ్చి ప్రోత్సహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లా బిత్తుల సూర్య కుమార్ ని మండల విద్యాశాఖాధికారులు జి.విజయ కుమార్, జి.వి సూర్య నారాయణ, గ్రామ సర్పంచ్ వడ్ల పాటి రాజేంద్ర ప్రసాద్, యం.పి.టి.సి విప్పర్తి శారధ తదితరులు విద్యార్థినులను అభినందించారు.

త్రీ శక్తి లలో ఒకరైన శ్రీ మహా లక్ష్మీదేవి అమ్మవారి దర్శనం

విస్సన్నపేట,అక్టోబరు 8 (వార్తాప్రభ) : త్రీ శక్తిలలో ఒకరైన శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో శరన్నవరాత్రుల ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో ఆరవ రోజున శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగింది. పార్వతి దేవి మాత, సరస్వతి తల్లి, లక్ష్మీ అమ్మవారు త్రీ శక్తులలో శ్రీ మహాలక్ష్మి దేవి ఐశ్వర్యానికి ధైర్యానికి ప్రసిద్ధి అని మహిషాసుర సంహారంలో భాగమైన శ్రీ మహా లక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కమల వరదాస్తంతో దర్శనమిస్తుందన్నారు. దనరమహోత్సవాలలో భాగంగా మహాలక్ష్మి అవతారాన్ని దర్శించుకోవడం అత్యంత శుభకరం క్షీరసాగర మదనం నుంచి జన్మించిన శ్రీ మహాలక్ష్మి తన భక్తులకు ఐశ్వర్యం సౌభాగ్యం అష్టసిద్ధులను ప్రసాదిస్తుంది. ధనం ధాన్యం ధైర్యం విజయం విద్య సౌభాగ్యం తదితర వరాలను ప్రసాదించే అష్టలక్ష్మి స్వరూపమే శ్రీ మహాలక్ష్మి అమ్మవారని ఆ తల్లిని ఉపాసిస్తే శీఘ్ర పలితాలు అందుతాయని వేదాలు చెబుతున్నాయని పండితులు తెలియజేస్తున్నారు. ఇందుగలదు అందు లేదు అనే సందేహం లేకుండా అన్ని జీవులలోనూ ఉండే లక్ష్మీస్వరూపమే దుర్గాదేవి అని చండీ స్తుతి లో ఉంది అని అందుకే దసరా నవరాత్రులలో మహాలక్ష్మి అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని ప్రసిద్ధి. సంపదకు ప్రతిరూపమైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పూజిస్తే నిత్య నిరంతర పరమ సర్వకాల సర్వావస్థలందు సకల దరిద్రాలు తొలగిపోయి సిరిసంపదలు ఆవాలమై కుటుంబ క్షేమం సంతోషం ఉంటుందని అందరి నమ్మకం. సంపదకు ప్రతిరూపమైన మహాలక్ష్మి దేవతను గులాబీ రంగు వస్త్రంతో అలంకరిస్తారని పాలసముద్రం నుంచి ఉద్భవించినందుకు ప్రత్యేకగా కలువలతో గాని తెల్లటి పూలుతో కానీ పూజకు వినియోగించడం జరుగుతుందని అదేవిధంగా క్షీర సముద్ర రాజ తనయకి షేర్ అన్నాన్ని నివేదించడం అది అందించలేని భక్తులు ఉంటే అటుకులు బెల్లం కొబ్బరి కలిపిన ప్రసాదం నివేదించడం చేయవచ్చని బ్రాహ్మణోత్ములు చెప్పడం జరుగుతుంది. అమ్మవారి భక్తుడైన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాను ఎడమ కాలు వాపు నొప్పి వలన బయటికి రాలేకపోయిన ద్వారకా నగర్ లోని అమ్మవారి ఆలయంలో పూజల గురించి ధూప దీప నైవేద్యాల గురించి ప్రతిక్షణం తెలుసుకోవడం జరుగుతుంది. గతంలో తమ కుటుంబం అమెరికాలో ఉన్నప్పుడు కూడా దసరా మొదటి రోజు మా ఇలవేల్పు అయినా కనకదుర్గమ్మ అమ్మవారి పూజలో కూర్చోవాలనే కోరికతో తమ మనవరాలు పుట్టిన మాసంలోనే ఇండియా వచ్చి అమ్మవారి సన్నిధిలో శరన్నవరాత్రులలో తొలి పూజలో తమ దంపతులను కూర్చున్నామన్నారు. అమ్మను నమ్మిన వారికి ఆ తల్లి ఆశీస్సులతో నిత్యం శుభం జరుగుతుంది అని ఆయన చెప్పారు.

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలకు రావాలని కే.యం. ప్రతాప్ కు ఆహ్వానం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి, తెలుగు తల్లి నగర్ లో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ వారు నిర్వహిస్తున్నటువంటి, శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని విచ్చేయమని శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో తారా సింగ్, జయమ్మ, సంగీత, రత్నమ్మ, అనిత తదితరులు ఉన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సాయి హిల్స్ లో అన్నదాన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8 (వార్తాప్రభ) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజులరామారం డివిజన్ వరిధిలో ని మహాదేవపూర్ లోని శ్రీ సాయి హిల్స్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలనికోరుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏ వెంకటేష్,జి సంతోష్,వి మురళి,బి రాజు,పి మురళి కృష్ణా,వి వీరన్, కె నిరంజన్, గరదాసు అనిల్ కుమార్, కిరణ్ కుమార్, మొగిలి,శివ, తదితరులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8 (వార్తాప్రభ) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం చింతల్ 128 డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని ఇంద్ర సింగ్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, భగత్ సింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనాథ్ రావు, బుచ్చిరెడ్డి, వరదరాజు, ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, నారాయణరెడ్డి, ఇంద్రసింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు భూషణం గౌడ్, అప్పారావు, రాజశేఖర్, భాస్కర్, శ్రీనివాసులు, సత్తయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ఎమ్మెల్యే కుంభం ప్రత్యేక పూజలు

వలిగొండ: అక్టోబర్ 8 (వార్తాప్రభ):శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ దుర్గా అమ్మవారు మంగళవారం మహా లక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ పురోహితులు అర్చకుల నంది బట్ల లక్ష్మి నారాయణ శాస్త్రి,శ్రీకర్ శర్మ శాస్త్రి ఆధ్వర్యంలో మహా రుద్ర హోమం ఘనంగా నిర్వహించంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రుద్ర హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శీష్టి సతీష్,ఉపాధ్యక్షులు మాటూరి శివకుమార్, మైసోళ్ళ శ్రీకాంత్,జనరల్ సెక్రెటరీ తోట శేఖర్,సలహాదారులు మాటూరి కృష్ణ, పాతకోట నరేష్, కార్యదర్శిలు నాగేల్లి పాండు మైసోళ్ళ వేణు,మైసోళ్ళ ప్రవీణ్,మధు,ఆమనగంటి అరవింద్,మాటూరి ప్రభాన్,నితిన్, యశ్వంత్,సన్నీ ,సూర్వీ శివ,సాయి,శిష్టి కౌశిక్ ,గ్రామ పెద్దలు మహిళలు సోదరీమణులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అమరజీవి చెర్క జగన్నాధం ఆశయ సాధనకు పునరంకితమవుదాం...

వలిగొండ: అక్టోబర్ 8 (వార్తా ప్రభ ప్రతినిధి)గోకారం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ చెర్క జగన్నాధం ఆశయాలను సాదించేందుకు నిరంతరం కృషి చేస్తూ ఆయన ఆశయ సాధనకు పునరంకితం అవుదామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు.మంగళవారం చెర్క జగన్నాధం గారి 27 వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాతులర్పించారు కామ్రేడ్ చెర్క జగన్నాధం చిన్నతనంలోనే వామపక్ష భావాలకు ఆకర్షితుడై యువజన సంఘం నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి సిపిఎం పార్టీ నాయకుడిగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ గ్రామ సర్పంచ్ గా ఎదుగడాన్ని చూసి ఓర్చుకొని స్వార్థపర శక్తులు అభివృద్ధి వ్యతిరేకులు నక్సలైట్లతో చేతులు కలిపి వలిగొండ మండల కేంద్రంలో మధ్యాహ్నం పూట దారుణంగా హత్య చేయించారని అన్నారు.జగన్నాధాన్ని చంపినంత మాత్రాన సిపిఎం వెనక్కి పోలేదని మరింత ముందుకు పోతూ ప్రజలకు అంటిపెట్టుకొని గ్రామ సర్పంచ్ గా 15 సంవత్సరాలుగా సర్పంచ్ పదవిని గెలుస్తూ వస్తుందని జగన్నాధం ఆశయాల కోసం మరింత ముందుకు సాగుదామని జగన్నాధం కోరుకున్న దోపిడీ పీడనలేని వ్యవస్థను తీసుకురావడం కోసం పోరాడుదాం పోరాడుదామని పిలుపునిచ్చారు.జగన్నాధం ఆశయ మార్గంలో మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కందడి సత్తిరెడ్డి, కవిడే సురేష్,వాకిటి వెంకటరెడ్డి,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు వేముల లక్ష్మయ్య,రాధారపు మల్లేశం,కొండూరు సత్తయ్య, రాపోతు వెంకులు,కొమ్ము స్వామి, పబ్బు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం- శాసనసభ్యులు అరికపూడి గాంధీ

శేరిలింగంపల్లి,అక్టోబర్ 8 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారా నగర్ కి చెందిన సయ్యద్ అజార్ అలీ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీ.ఎం.ఆర్.ఎఫ్- ఎల్.ఓ.సి) ద్వారా మంజూరైన 2,50,000 /- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీ.ఎం.ఆర్.ఎఫ్- ఎల్.ఓ.సి మంజూరి పత్రాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి,అక్బర్ ఖాన్ మరియు తదితరులు పాల్గొన్నారు

అన్ని వర్గాలకు భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం!!

- ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు
- ఆడబిడ్డల పాలిట అపన్న హస్తం కాంగ్రెస్
- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

పెద్దపల్లి/ రామగుండం: అక్టోబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)అన్ని వర్గాలకు భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తున్నది అని సంతోషం వ్యక్తం చేశారు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు మంగళవారం నియోజకవర్గ పరిధిలోని అంతర్గాం మండల పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు శాసనసభ్యులు రాజ్ ఠాకూర్. ఈ నందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..... కేవలం 10 నెలల పాలనలోనే ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హృదయాలను దోచుకుంటున్నదిని అన్నారు. ఆడబిడ్డల పాలిట అపన్న హస్తం కాంగ్రెస్ అనే ధైర్యం ఇచ్చారు. సుమారు 110 మంది లబ్ధిదారులకు ఒక కోటి రెండు లక్షల పై చిలుకు రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ వర్క్ స్పీడ్ అప్ చేయాలి!!

- వీలైనంత త్వరగా లబ్ధి దారులకు అందుబాటులోకి తీసుకురావాలి
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)డబుల్ బెడ్ రూమ్ వర్క్ స్పీడ్ అప్ చేయాలి అని సంబంధిత అధికారులకు సూచించారు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష. ఈ మేరకు మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ మూడవ డివిజన్ పరిధిలోని జంగాలపల్లిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, పని తీరును పరిశీలించారు జిల్లా కలెక్టర్. ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేసి చిన్న చిన్న సమస్యలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నగర కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి పారిశుద్ధ నిర్వహణపై పలు సూచనలను చేశారు. వీరితోపాటుగా జిల్లా అదనపు కలెక్టర్, మేయర్ అధికారులు పాల్గొన్నారు.

రెడ్డి బంధువుల ఐక్యమత్యమే మహాబలం

- కమ్యూనిటీ హాల్ నిర్మించుకుందాం
- సంక్షేమానికి కావాల్సిన నిధులను సమకూర్చుకుందాం
- సేవా కార్యక్రమాలు నిర్వహించుకుందాం
- సంఘం గౌరవ అధ్యక్షులు లేళ్ల వెంకట్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 8 (వార్తాప్రభ):రెడ్డి బంధువులు ఐక్యంగా ముందుకు సాగితే మహాబలం సమకూరడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని కొత్తగూడెం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కెసిఓఏ క్లబ్ లో మంగళవారం రెడ్డి సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా రెడ్డి సంఘాన్ని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్డి బంధువులంతా ఏకం కావాలన్నారు. రెడ్డి సంక్షేమ సంఘానికి ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంఘాన్ని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు కోసం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. కావాల్సిన నిధులను సమకూర్చుకుంటూ ఇతరులకు సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చునని పేర్కొన్నారు. ముఖ్యంగా రెడ్డి కుటుంబంలో ఉన్న నిరుపేదలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్య వైద్య పరంగా రెడ్డి కులస్తులలో పేదలు ఉంటే వారి సంక్షేమానికి పాటు పడదామన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కొత్తగూడెం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా లేళ్ల వెంకట రెడ్డి, అధ్యక్షులుగా వజ్రాల జమలా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యరమల శ్రీనివాస రెడ్డి, కోశాధికారిగా కాసాని శ్రీనివాస రెడ్డి, గౌరవ సలహాదారు మేరెడ్డి జనార్ధన రెడ్డి, అధికార ప్రతినిధి వై.శ్రీనివాస రెడ్డి లను ఎన్నుకున్నారు జవహర్ రెడ్డి, పోరెడ్డి గోపాల రెడ్డి, ముప్పాని సోమి రెడ్డి, కందుల సుధాకర్ రెడ్డి, లింగం పిచ్చి రెడ్డి, రెడ్డెం తులసి రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

గ్రామపంచాయతీ సిబ్బందికి చీరలు పంపిణీ

వలిగొండ:అక్టోబర్ 8 (వార్తాప్రభ):పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఐటి పాముల రవీంద్ర రమ్యశ్రీ దంపతులు వలిగొండ గ్రామపంచాయతీ సిబ్బందికి మరియు నీరుపేద మహిళలకు 27వేల విలువచేసే చీరలను మంగళవారం పంపిణీ చేశారు.అంతేకాకుండా దసరా పండుగ కానుకగా 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే సంస్మరణ దినోత్సవం!!

ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం విభాగంలో పోటీలకు ఆహ్వానం

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి/ రామగుండం: అక్టోబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి) పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే ఘనంగా నిర్వహించడంతోపాటు ముందస్తుగా ఔత్సాహిక యువత కోసం ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం విభాగంలో పోటీలకు ఆహ్వానం పలుకుతున్నట్లు వివరాలను పత్రిక ప్రకటనలో వెల్లడించారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. పోలీసు త్యాగాలు, విధుల్లో కనబరిచే ప్రతిభను తెలిపే విధంగా షార్ట్ ఫిలిమ్స్ చిత్రీకరించి పోటీల్లో పాల్గొనాలని కోరారు. పోటీల్లో పాల్గొనడానికి 8712656596, 8712656587 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎమ్మెల్యే ను కలిసిన మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి

వలిగొండ:అక్టోబర్ 8 (వార్తాప్రభ):మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ

వాకిటి పద్మ ఆనంతరెడ్డి పుణ్యక్షేత్రాలు పూరిజగన్నాథ దేవాలయం.కాశి దేవాలయం అయోధ్య రామ మందిరం అలహాబాద్ లో త్రివేణి సంగమం పుణ్యక్షేత్రాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దైవదర్శనం చేసుకున్నారు. మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వలిగొండ మండల కేంద్రంలో శాలువాతో సన్మానం చేసి లడ్డు ప్రసాదం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,అరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,బత్తిని సహదేవ్,తుమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు

ఎమ్మెల్యే కుంభంకు కృతజ్ఞతలు తెలిపిన బత్తిని నగేష్ గౌడ్

వలిగొండ:అక్టోబర్ 8 (వార్తాప్రభ):పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో గత 20 సంవత్సరాలుగా కరెంటు లో వోల్టేజ్ సమస్యను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి బీసీ కాలనీవాసులకు శాశ్వత పరిష్కారం చేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి బీసీ కాలనీ వాసులందరి తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు బత్తిని నాగేష్ గౌడ్ అన్నారు.

ఎడిటోరియల్

పవన్ కి ప్లాన్ బీ ఉందా ?

రాజకీయాల్లో ప్లాన్ ఏ బీ సీ డీ ఇలా చాలా ఉండాలి. ఎందుకు అంటే రాజకీయమే అంత. ఎపుడు ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు. ప్లాన్ ఏ అనుకుని వెళ్తే అది రివర్స్ కావచ్చు. అపుడు వెంటనే ప్లాన్ బీ కి వెళ్లేలా ప్లాన్స్ ఉండాలి. ఈ విషయాలు అన్నీ తెలిసిన వారు కాబట్టే చంద్రబాబు రాజకీయంగా అర్ధ శతాబ్ద కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంటున్నారు.రాజకీయం అంటే మరు క్షణం ఏమి జరుగుతుందో తెలియదు. ఇక్కడ మిత్రులు శత్రువులు ఎవరూ శాశ్వతం కాదు, రాజకీయంగా మనుగడ సాగించాలంటే ప్లాన్స్ సిద్ధం చేసుకోవాలి. అదే విధంగా ఎన్ని చేసినా తన మూల సిద్ధాంతం మారలేదు అని జనాలను పార్టీ జనాలను నమ్మించగలగాలి.చంద్రబాబు అయితే 2018లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నారు. దానికి ఆయన చెప్పిన రీజన్. బీజేపీని ఎదుర్కోవాలంటే అంతా కలవాలి అని. గతంలో కాంగ్రెసేత పక్షాలు ఉండేవి. ఇపుడు బీజేపీయేతర పక్షాల రాజకీయం అవసరం అని జనాలకు చెప్పగలిగారు. దాంతో ఏ కాంగ్రెస్ కి అయితే బద్ధ వ్యతిరేకంగా ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారో ఆ కాంగ్రెస్ తో టీడీపీ చేతులు కలిపినా పెద్దగా ఇబ్బంది అయితే రాలేదు.ఇక అయిదేళ్ళు తిరగకుండానే బాబు మళ్లీ బీజేపీతో చేతులు కలిపారు. 2024లో అధికారంలోకి వచ్చారు ఎవరేమి అనుకున్నా ఆయన పట్టించుకోలేదు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తోంది. ఏపీ బాగుపడాలి అంటే కేంద్ర సాయం ముఖ్యమని ఏపీ జనాలకు ఫుల్ క్లారిటీతో చెప్పగలిగారు.ఇక ఈ బంధం ఎన్నాళ్ళు అంటే ఏమో చెప్పలేరు. ఏపీ ప్రయోజనాలే తనకు పరమావధి అని బాబు ఒకటికి పది సార్లు చెబుతూ వస్తున్నారు. దాంతో కేంద్రంలో రాజకీయం మారి ఇండియా కూటమి అధికారంలోకి వచ్చినా ఏపీ కోసం అని మద్దతు ఇచ్చినా ఇవ్వవచ్చు అని అంటున్నారు. అలా బాబు వద్ద ప్లాన్ బీ కూడా రెడీగా ఉంటుందని సెటైర్లు ఉన్నాయి.సరే రాజకీయంగా అపర చాణక్యుడు చంద్రబాబు కాబట్టి ఆయన ఆలోచనలను ఊహించడం కూడా కష్టమే. ఇక జనసేన అధినేత విషయానికి వస్తే ఆయన కూటమిని కట్టించి ఏపీలో వైసీపీని ఓడించడంలో సక్సెస్ అయ్యారు. అలా పవన్ ఎంతో వ్యూహంగా ఆలోచించారు అని అంతా అనుకున్నారు.కానీ రాజకీయం ఎపుడూ అలాగే ఉండదు కదా బీజేపీ మూడవసారి మెజారిటీ రాకున్నా మిత్రుల అండతో అధికారంలోకి వచ్చింది. మరి 2029 ఏమిటి అన్నది కూడా ఉండాలి కదా. అలా అని బీజేపీని దూరం చేసుకోమని కాదు. బీజేపీకి వత్తాసుగా ఉండేలా వీర హిందూత్వను పుచ్చుకుని జనంలో పెద్ద గొంతుకతో వస్తే రేపటి రోజున బొమ్మ తిరగబడితే అపుడు పరిస్థితి ఏంటి అన్నది కూడా చూడాలి కదా అంటున్నారు.అఫ్ కోర్స్ పవన్ తిరుపతి సభలో తనకు సనాతన ధర్మం కంటే ఏదీ ముఖ్యం కాదు ఆఖరుకు తన రాజకీయం కూడా అని చెప్పేశారు అనుకోండి. కానీ ఆయన నిర్మించిన జనసేనలో అలాంటి పరిస్థితి ఉందా. పార్టీలో చేరిన వారు చేరబోయే వారు కూడా అలాగే అనుకోరు కదా. వారంతా జనసేన మరింతగా విస్తరించాలని అధికారంలోకి వచ్చి పవన్ సీఎం కావాలని కూడా భావిస్తారు కదా.ఇక పవన్ ఇంతలా కుండబద్ధలు కొట్టేశాక ఎడమ వైపునకు వస్తే ఇబ్బందే అంటున్నారు. అయన రైటిస్ట్ పాలిటిక్స్ ని చాలా క్లియర్ ఎంచుకున్నారు అని అంటున్నారు. అయితే టీడీపీ న్యూట్రల్ పాలిటిక్స్ చేస్తోంది. రేపటి రోజున బీజేపీకి ఆదరణ తగ్గితే లౌకిక రాగం కూడా అందుకోవడానికి సిద్ధంగా ఉందని అంటున్నారు.పవన్ ఈ రోజు సనాతన ధర్మం అంటూ గర్జించి రేపు లౌకిక వాదం అన్నా లేక వేరే విధంగా మాట్లాడినా లోకం మెచ్చుతుందా అన్నదే కదా ప్రశ్న. ఇక పవన్ మీద కమలం ఆశలు బోలెడు పెట్టుకుంది. ఏపీతో పాటు దక్షిణాదికి ఆయననే ముందు పెట్టి తాంజ్ రాజకీయ గోదారి ఈదాలని అనుకుంటోంది. పవన్ ప్రస్తుతం రైటిస్ట్ పాలిటిక్స్ నే చేస్తున్నారు అని ఆయన ప్రత్యర్ధులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయనకు బీజేపీ నమ్మకమైన మిత్రుడు అంటున్నారు.2029 నాటికి ఏమైనా తేడా వస్తే ఏపీలో టీడీపీ ఇండియా కూటమిలో చేరితే అంత సులువుగా పవన్ వెళ్ళలేరు. పైగా మోడీని మించిన వారు ఎవరూ లేరని వీర భక్తిని ప్రదర్శిస్తున్న పవన్ బీజేపీతో కలసి 2029లో పోటీ చేయాల్సి ఉంది. సో పవన్ కి ఉన్నది ఒకే ప్లాన్ అదే ప్లాన్ ఏ అని అంటున్నారు. చూడాలి మరి ఈ మధ్యలో ఏమి జరుగుతుందో.

కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి కి చర్యలు తీసుకోండి

ఎమ్మెల్యే వసంతకు కొండపల్లి నాయకుల వినతి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):- కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు కొండపల్లి మున్సిపాలిటీ కూటమి నాయకులు. ఈ సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ లో సుమారు లక్ష జనాభా కలిగి ఉన్నారని, ప్రజలు ఉపాధి కోసం పలు ప్రాంతాలు కు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి చెందుతే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరారు.రైల్వే స్టేషన్ ప్లాట్ఫారమ్ అసంపూర్తిగా ఉంది దానిని వెంటే పూర్తిచేసి అందుబాటులోకి తేవాలి.శాతవాహన, షిర్డి లాంటి ఎక్స్ప్రెస్ రైళ్లను కూడా కొండపల్లి స్టేషన్లో ఆపుటకు రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వాలి. ముఖ్యంగారైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. యన్.టి.టి.పి.యస్ వ్యాగన్స్ రైల్వే స్టేషన్ లో ప్లాట్ఫారమ్ మీదే ఉండి పోవడం వలన ప్రయాణికులకు, పెద్ద వయస్సు వారికి మెట్ల మార్గం ద్వారా వెళ్ళటం ఇబ్బందికరంగా ఉంది. కావున రైల్వే వ్యాగన్స్ లేకుండా అన్నా చూడాలి. లేదా ఇ.యస్.సి ఎక్సావేటర్ పెట్టేల రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలి.రైల్వే స్టేషన్ ముఖద్వారం ప్రజలకు ప్రయాణికులకు తెలిసేటా ఏర్పాటు చేయాలని బంతి పత్రంలో కోరారు. తప్పకుండా కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని ఎమ్మెల్యే వసంత నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల గాంధీ,చెరుకుమల్లి సురేష్, హైదర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి జిల్లాలో చెరువులు పునరుద్ధరించాలి

సత్యసాయి అక్టోబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి) సత్యసాయి జిల్లాలో చెరువు పునరుద్ధరించాలని ఆర్సిపిఐ ముఖ్య నేతలు మంగళవారం డిమాండ్ చేశారు. కదిరి ఎర్రకోట కాలనీలో ఆర్సిపిఐ ముఖ్య నేతల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నాగన్న హాజరై దిశా నిర్దేశం చేశారు. ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి సతీష్, పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ అలాం. ప్రతిభ హాజరయ్యారు. జిల్లాలోని చెరువులను మరమ్మతు చేసి పూడిక తీసి చెరువులు పునరుద్ధరించాలి అన్నారు.

దుర్గగుడిలో దసరా ఉత్సవాల నిర్వహణలో కూటమి ప్రభుత్వంఘోర వైఫల్యం

■ దుర్గగుడి పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు ఘాటు విమర్శలు

విజయవాడ పశ్చిమ అక్టోబర్ 8: (వార్తా ప్రభ ప్రతినిధి)దుర్గ గుడిలో దసరా ఉత్సవాల నిర్వహణలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని దుర్గ గుడి పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు ఘాటుగా విమర్శించారు. మంగళవారం చిట్టినగర్ కే ఎల్ పార్క్ వద్ద ఉన్న తన కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. దుర్గగుడి ఉత్సవాలను అడ్డం పెట్టుకుని కూటమి నాయకులు దోపిడీకి పాల్పడుతున్నారని, జీరో టిక్కెట్ విధానంతో భక్తులను దోచుకుంటూ అమ్మవారి ఆదాయానికి గండి కొడుతున్నారని విమర్శించారు. దుర్గగుడిలో భక్తులకు తగిన సౌకర్యాలను కలుగజేయడంలో దుర్గగుడి ఈవో ,అధికారులు విఫలమయ్యారని రాంబాబు విమర్శించారు. దుర్గగుడి విషయంలో ప్రస్తుత పాలకవర్గం చైర్మన్ అయిన తనకు ఏమాత్రం సరైన రీతిలో గౌరవం ఇవ్వలేదని, తనకు ఆహ్వాన పత్రికను కూడా తన పేరు లేకుండా చిన్న స్థాయి ఉద్యోగితో పంపించారని చెప్పారు. ఇటువంటి అనైతిక చర్యలకు కూటమి ప్రభుత్వం పాల్పడటం హేయమని అన్నారు. తమ పాలకు మండలికి ఫిబ్రవరి 6- 2025 వరకు పదవీకాల సమయం ఉందన్నారు. దుర్గగుడిలో దసరా ఉత్సవాల శోభ ఏ మాత్రం కనిపించడం లేదని, భక్తులను అష్ట కష్టాలు పాలు చేస్తున్నారని కర్నాటి రాంబాబు విమర్శించారు . దసరా ఉత్సవాల్లో 500, 300 రూపాయల టికెట్లు కొన్న భక్తులను పట్టించుకోకుండా తమకు ఇష్టం వచ్చిన వారిని దర్శనాలకు అనుమతించడం ఏం న్యాయమని ప్రశ్నించారు. దుర్గగుడికి పాలకమండలి ఉన్నా వారిని కనీసం సమావేశాలకు పిలవకుండా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు కేవలం తమ వారికి దర్శనాలను చేయించడానికి పరిమితం అవుతున్నారని, వారు భక్తులకు ఏమాత్రం సేవ చేయడం లేదని విమర్శించారు. దుర్గగుడిని అభివృద్ధి చేయాలనే తపనతో తమ పాలకవర్గం అనేక ప్రణాళికలు వేసిందని, అయితే వాటిని ప్రస్తుత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో దసరా ఉత్సవాల సమయంలో భక్తులకు సౌకర్యాలను, అమ్మవారి దర్శనాలను సులువుగా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం అటువంటి చర్యలకు అధికారులు, కూటమి నాయకులు మంగళం పాడారని విమర్శించారు. ఉత్సవాలకు 15 కోట్ల రూపాయలు కేటాయించారని , దాంట్లో భారీ అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు. సమావేశంలో దుర్గగుడి పాలక మండలి సభ్యులు నంబూరి రవి, అమ్మవారి భక్తులు కేసరి కృష్ణారెడ్డి కూడా పాల్గొన్నారు.

శ్రీ దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా చేతులు మీదుగా వందలాది మంది కి అన్నప్రసాదం ప్రారంభం

విజయవాడ పశ్చిమ అక్టోబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీశ్రీశ్రీ గంగా-దుర్గా-మారమ్మవిశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో మంగళవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యం జరిగేలా సామూహిక కుంకుమార్చనలో వందలాది మంది ముత్తైదువులు పాల్గొన్నారు.దసరాశరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా చిట్టినగర్ కుండల మార్కెట్ వద్ద గల శ్రీశ్రీశ్రీ గంగా-దుర్గా-మారమ్మ విశ్వేశ్వర స్వామి దేవస్థానం లో మంగళవారంసామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు.దసరా ఉత్సవాల్లో ఆరోరోజుఆలయ ఉపాసకురాలు తమ్మిన రవీనాఆధ్వర్యంలో జరుగుతున్నఈ వేడుకల్లో భాగంగా అమ్మవారు శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకుదర్శనమిచ్చారు. మహిళలకుఎంతో ఇష్టమైన దసరా ఉత్సవాలలో మంగళవారంఉదయం వందలాది మందిముత్తైదువులకు ఈ సామూహికకుంకుమార్చన లో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిచేతులు మీదుగా పూజలు నిర్వహించారు. వందలాదిమంది భక్తులుఅమ్మవారిని దర్శించుకున్నారు. దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా చేతులు మీదుగాఅన్నదానం ప్రారంభించగా వందలాది మంది అమ్మవారి అన్న ప్రసాదాలుఆరగించారు. ఆమె భక్తులను ఆశీర్వదించారు.

వనం మనం కార్యక్రమానికి హాజరైన మంత్రి

నిరుపేద కుటుంబాలకు బట్టలు పంపిణీ

మచిలీపట్నం అక్టోబర్ 8 (వార్తా ప్రభ ప్రతినిధి)మచిలీపట్నం మంగళవారం అరిసేపల్లి పంచాయతీ చిట్టి పాలెం గ్రామంలో లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి లైన్స్ క్లబ్ఆఫ్ మచిలీపట్నం సంయుక్త గా వనం మనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర హాజరయ్యారు ఈ వనం మనం కార్యక్రమం లో మంత్రి చేతులమీదుగా నిరుపేదలైన 100 కుటుంబాలకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని మొక్కలు పెంపొందించడం చాలా అవసరం అని పచ్చని మొక్కలు వాతావరణ సమతుల్యతను కాపాడతాయని ప్రతి ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైన్స్ గవర్నర్ గద్దె శేషగిరి ,గాట్ వైస్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి. డిస్టిక్ సెక్రెటరీ ఎం. రామారావు. ఆర్ సి. ఉపద్రష్ట రాంబాబు. జెడ్ సి జి.శివ ప్రసాద్. ప్రగతి అధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు. జిల్లా నాయకులు రామదేని వేణుబాబు. పి ప్రభాకర్ రావు. సనక సుబ్బారావు. కె.వి రమణ. పి కేశవరావు. ఉరిటి రామారావు.కె కృష్ణంరాజు. గ్రామస్తులు. అమ్మిరెడ్డి శివయ్య. దిడ్డి రాజు.రామదేని రాజా రమేష్. వీర్లంక సూరిబాబు. చండికి ఉపేంద్ర .చండికి రామ్మోహన్రావు. పులి బసవయ్య. కోటప్రోలు సాయిరాం. నరిశెట్టి రత్తయ్య. చండిక హరిబాబు. మల్లంపల్లి మనేందరావురావు.మోకా కృష్ణ .కాగిత నాగరాజు. శ్రీకాకుళం సముద్రాలు. వీరారాఘవయ్య. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఆకస్మిక తనిఖీలు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):- కొండపల్లి సెక్షన్ పరిధిలో మంగళవారం నాడు విద్యుత్ శాఖ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ రూరల్ డివిజన్ ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు హనుమయ్య మాట్లాడుతూ 42 బృందాలుగా ఏర్పడి 3031 సర్వీసులు తనిఖీ చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా 168 సర్వీసుల మీద కేసులు నమోదు చేశామని, 64,08,44 రూపాయలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు అధిక లోడు వాడుతున్న వారు అదనపులోడును క్రమబద్ధీకరించుకొనవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వెంకటేశ్వరావు, ఇబ్రహీంపట్నం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కేవై కొండలరావు, విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి హరి కిరణ్, రూరల్ డివిజన్ ఏఈలు మరియు రూరల్ డివిజన్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీవోను కలిసిన విజిలెన్స్ కమిటీ సభ్యులు

కళ్యాణదుర్గం అక్టోబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి)కళ్యాణదుర్గం ఇన్ ఛార్జి డివిజనల్ అధికారిగా వినూత్న బాధ్యతలు స్వీకరించడంతో మంగళవారం డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామాంజనేయులు, ఉపేంద్ర, హరీష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం డివిజన్ లో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఆర్డీవో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

మహాలక్ష్మి అవతారాన్ని దర్శించుకున్న డీజీపీ ద్వారక తిరుమలరావు

విజయవాడ పశ్చిమ అక్టోబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ మంగళవారం మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనంఇచ్చారు. డీజీపీ ద్వారకాతిరుమల రావు సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్ర పటం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య భక్తులకు సులభతర దర్శనమే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తుందని వివరించారు. విఐపి దర్శనాల కోసం వస్తున్న భక్తులు వారికి కేటాయించిన సమయంలోనే దర్శనం చేసుకోవాలని సూచించారు. మూల నక్షత్రం సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతుందని, అటువంటి సందర్భాలలో పోలీసులు సహనంతో బాధ్యత నిర్వహించాలని ఆదేశించారు. మూలా నక్షత్రం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ సమయోచితంగా వ్యవహరించాలన్నారు.

శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్.

విజయవాడ పశ్చిమ అక్టోబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారు ""శ్రీ మహాలక్ష్మి దేవి"" రూపంలో దర్శనమిస్తున్నారు.రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ సతీసమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలు, అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.అనంతరం అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులకు క్యూ లైన్ ల అందిస్తున్న సౌకర్యాలపై అధికారులను మంత్రి అనగాని సత్య ప్రసాద్ అడిగి తెలుసు కున్నారు.

భక్తి శ్రద్ధలతో నవదుర్గ పూజలు



మచిలీపట్నం అక్టోబర్ 8 (వార్తాప్రభ):నగరంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన మంగళవారం ఆలయాలు భక్తులతో కిక్కిరి సాయి. స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ పార్వతీదేవి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు సహస్రనామ కుంకుమార్చనలు, నగరేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన నవదుర్గ పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం సభ్యులు శ్రీ లలితా సహస్రనామ పారాయణ గావించారు. గరిమెళ్ళ నాగమణి ఆధ్వర్యంలో వాసుదేవ కోలాట భజన మండలి సభ్యుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. రాత్రి పంచ వాయిద్యాలతో నక్షత్ర హారతి, మంత్రపుష్పాలతో కార్యక్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది.

కూటమి గెలిచినా కాశ్మీర్ బీజేపీ చేతిలోనే ?

న్యూఢిల్లీ దేశంలో రెండు రాష్ట్రాల ఫలితాలు ప్రజలందరికీ ఉత్కంఠ కలిగించాయి. దేశాన్ని ఏలే బీజేపీ ఈ రెండు రాష్ట్రాలలో ఎలా తన రాజకీయ ప్రదర్శన చేస్తుంది అన్నది అందరిలోనూ ఆసక్తి బాగా పెరిగిపోయింది. దానికి కారణం కాశ్మీర్ లో 370 ఆర్టికల్ ని రద్దు చేసిన తరువాత తొలిసారి జరిగిన ఎన్నికలు.అంతే కాదు దేశంలోని మిగిలిన రాష్ట్రాలలో కంటే ఎక్కువగా కాశ్మీర్ అభివృద్ధి కోసం గత అయిదేళ్లలో కేంద్రం స్పెషల్ గ్రాంట్స్ ని సైతం వెచ్చించి ఖర్చు చేసింది. అక్కడ అభివృద్ధి కళ్ళ ముందు కనిపిస్తోంది. దానికి ప్రజలు అంగీకరిస్తున్నారు కూడా.అయితే కాశ్మీర్ లోయలో మాత్రం బీజేపీకి ఒక్క సీటు దక్కలేదు. జమ్మూలోనే ఉన్న 43 సీట్లలోనే బీజేపీ గెలుచుకుంటూ వస్తోంది. అలా 29 దాకా సీట్లతో అతి పెద్ద పార్టీగా ఉంది. ఇక కాశ్మీర్ లో మొత్తం సీట్లు 90 అయితే మరో అయిదురుగుని లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేస్తారు. వారంతా బీజేపీకి చెందిన వారే ఉంటారు అనడంతో సందేహం లేదు. అలా బీజేపీ ఈసారి బలమైన ప్రతిపక్ష పాత్రను కాశ్మీర్ లో పోషించబోతోంది.ఇక నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి మ్యాజిక్ ఫిగర్ ని సాధించి అధికారం అందుకోవడానికి సిద్ధంగా ఉంది. అయితే కాశ్మీర్ జమ్మూ ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా కేంద్రం ఉంచింది. దాంతో కాశ్మీర్ లో పరిస్థితి కూడా అచ్చం ఢిల్లీ మాదిరిగానే ఉంటుంది. ఇంకా ఎక్కువగానే ఉంటుంది అని చెప్పాలి.లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్రం తన పరోక్ష అధికారాలను చలాయించే అవకాశాలు కూడా ఉన్నాయి అని అంటున్నారు. 2019లో జమ్మూ కాశ్మీర్ లో రాష్ట్ర హోదా రద్దు చేసి కేంద్ర పాలిత ప్రాంతంగా చేసి కేంద్రం చట్టం చేసింది. దాంతో ఇపుడు బీజేపీకి ఇది అడ్వాంటేజ్ గా మారబోతోంది. అక్కడ ప్రజలు నెగ్గించిన ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. కానీ అదే సమయంలో అపరిమితమైన అధికారాలు ఏవీ ఉండవు.లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్ర పాలిత ప్రాంతాలలో కీలకంగా ఉంటారు అన్నది తెలిసిందే. నిజానికి బీజేపీ కనుక కాశ్మీర్ లో అధికారం అందుకుంటే రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని అనుకుంది. కానీ ఫలితాలు తేడా కొట్టడంతో బీజేపీ ఆ ఆలోచనలు చేయదని అంటున్నారు.దాంతో కాశ్మీర్ లో కూటమి ప్రభుత్వం పరిమితమైన అధికారాలలో పాలన చేయాల్సి ఉంటుంది అని అంటున్నారు. మరో వైపు కాశ్మీర్ లో మరింత పట్టు సాధించేందుకు బీజేపీ తనకు దక్కిన ఈ అవకాశాన్ని అధికారాన్ని మార్చుకుంటుందని అంటున్నారు.ఇంకో వైపు చూస్తే ఉగ్రవాదం గతంతో పోలిస్తే కాశ్మీర్ లో బాగా తగ్గింది. కానీ ఇంకా అది ఉంటూనే ఉంది.

మూల నక్షత్రం రోజు ప్రజలకు మరింత సౌకర్యాలను కల్పించండి

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

విజయవాడ వశ్చిమ అక్టోబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం శాఖధిపతులతో, దసరా నవరాత్రుల ఏర్పాట్లలో ఫీల్డ్ వర్క్ లో ఉన్న అధికారులతో టెలికాన్ఫెరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా మూల నక్షత్రం రోజు అమ్మవారి దర్శనానికి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి, ఏర్పాట్లను మరింత పెంచి, భక్తులకు ఎటువంటి ఇబ్బంది, లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు వరకు చేస్తున్న ఏర్పాటులలో ఎటువంటి లోపం లేకుండా చూసినందుకు సిబ్బందిని ప్రశంసిస్తూ, మూల నక్షత్రం రోజు కూడా ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా భక్తుల వద్దకు వెళ్లి సిబ్బంది చూసుకొని, అధికారులను ఆదేశించారు. భక్తులు అధిక శాతం లో వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల వద్దకు తామే ఒకటికి రెండుసార్లు వెళ్లి క్యూ లైన్ లో ఉన్న భక్తులకు త్రాగునీరు అందించడంలో ఎటువంటి చాప్యం వహించరాదని అన్నారు.

అంబేద్కర్ భవనం నిర్మాణం కొరకు ఎమ్మెల్యే ని కలిసిన మాల మహానాడు నాయకులు.

ముదినేపల్లి అక్టోబర్ 08 (వార్తా ప్రభ) రాష్ట్ర మాల మహానాడు నాయకులు ఈరోజు కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కలిశారు.స్థానిక మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీకి ఆనుకొని ఉన్నటువంటి రీ సర్వే నెం.178/1రు పంచాయతీ భూమి నూతి దగ్గర నుండి మెయిన్ రోడ్ వరకు గల ఖాళీ స్థలమును అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు గత 40సంవత్సరముల నుండి గ్రామస్థులు ఆపుకోవడం జరిగింది. సదరు స్థలంలో అంబేద్కర్ భవనం నిర్మాణం కొరకు ముదినేపల్లి గ్రామ పంచాయతీ బోర్డు తీర్మానం చేసి, ఎంఆర్ఓ ద్వారా పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించి, భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ను కోరిన మాలమహానాడు %ం% అనుబంధాల అధ్యక్షులు సేవా నాగజగన్ బాబురావు, టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఏసుపోగు దానియేలు, తెలుగు నవ గర్జన పార్టీ ఇంచార్జి జి ఈశ్వర్, కె నాగరాజు, మాజీ ఎంపీటీసీ జి రాజు, పి నరసింహారావు, ఎం లక్ష్మణ రావు, జి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ట్వీట్లతో సరిపెడుతున్న రోజా

అమరావతి అక్టోబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)వైసీపీలో ఫైర్ బ్రాండ్ ఎవరు అంటే కచ్చితంగా చెప్పే పేరు ఆర్కే రోజా. ఆమె 2009 ఎన్నికల ఫలితాల తరువాత ఆనాటి ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ని కలసి కాంగ్రెస్ లో చేరారు. ఆయన మరణానంతరం వైసీపీలో చేరారు. ఆ విధంగా పార్టీ పునాదుల నుంచి ఉన్న నేతగా గుర్తింపు పొందారు ఆమె ఇటీవల జరిగిన ఎన్నికల వరకూ అదే ఫైర్ తో పనిచేశారు.అయితే పార్టీ ఓటమి పాలు అయిన తరువాత మాత్రం రోజా కనిపించడం లేదు అన్న చర్చ అయితే ఉంది. రోజా గతంలో మాదిరిగా మీడియా ముందుకు రావడం లేదు, ధాటీగా రియాక్ట్ కావడం లేదు అన్న మాట ఉంది. ఏపీలో చూస్తే పసి పిల్లలు మైనర్ బాలికల మీద అత్యాచారాలు వరసబెట్టి జరుగుతున్నాయి. వీటి మీద టీడీపీ కూటమి సర్కార్ ని నిగ్గదీయాల్సిన నేపథ్యంలో రోజా కేవలం ట్విట్టర్ కే పరిమితం అవుతున్నారు.తాజాగా పిఠాపురంలో ఒక మైనర్ బాలిక మీద అత్యాచారం ఘటనలో రోజా ట్విట్టర్ ద్వారా పవన్ మీద విమర్శలు కురిపించారు. అందులో కాస్తా గట్టిగానే పవన్ మీద పంచులేశారు.

అయితే తన సొంత జిల్లా చిత్తూరులోని పుంగనూరులో పసి బాలిక కిడ్నాప్ హత్య ఉదంతం కూడా ఇటీవల హీటెక్కించింది. అయినా రోజా నుంచి స్ట్రాంగ్ గా కామెంట్స్ రాలేదని అంటున్నారుఅదే సమయంలో వైసీపీ నుంచి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ప్రతీ రోజూ ప్రెస్ మీట్ పెట్టి కూటమి ప్రభుత్వం మీద నిప్పులు చెరుగుతున్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వంలో మహిళలకు పసి పిల్లలకు రక్షణ లేదని కూడా ఆమె ఆరోపిస్తున్నారు. అలాగే వైసీపీ అధికార ప్రతినిధిగా యాంకర్ శ్యామలను కూడా రంగంలోకి దించారు. ఆమె వీడియో బైట్ ద్వారా చంద్రబాబు ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించారు ఇరవై నాలుగు గంటలు తిరగకుండానే తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చి అక్కడ మీడియా మీటింగ్ పెట్టి మరీ పదునైన విమర్శలు చేశారు. ఈ ఇద్దరూ రాజకీయంగా చూస్తే రోజా కంటే జూనియర్లుగానే ఉన్నారు. అయితే రోజా ఫైర్ బ్రాండ్ గా చేసే విమర్శలు వేరే లెవెల్ లో ఉంటాయని అంటున్నారు. ఆమె మీడియా ముందుకు రావాల్సిన అవసరం ఉందని కానీ ఎందుకు రావడం లేదు అన్న చర్చ సాగుతోంది.ఇవన్నీ ఇలా ఉంటే రోజా జీవిత లక్ష్యం అయిన మంత్రి పదవిని అందుకోవడం నెరవేరిందని అందుకే ఆమె రాజకీయంగా ఇపుడు నిదానం ప్రదర్శిస్తున్నారు అని అంటున్నారు. అయితే ఏపీలో కూటమి ప్రభుత్వం మీద ప్రత్యక్ష పోరాటానికి ఇంకా తగిన సమయం రాలేదని భావించే ఆమె ట్విట్టర్ కి పరిమితం అవుతున్నారు అని అంటున్న వారూ ఉన్నారు. ఏది ఏమైనా రోజా లాంటి ఫైర్ బ్రాండ్ కనిపించకుండా ఎంత విమర్శించినా అది అధికార కూటమికి ఎక్కడని అంటున్నారు. మరి రోజా కూటమి మీద డైరెక్ట్ ఫైట్ కి ఎపుడు ముహూర్తం పెట్టుకున్నారో తెలియదు అని అంటున్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బందరు నుండి భారీ మెజార్టీ ఇస్తాం

- బందరు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్య మిచ్చింది. - పోర్టు, బీపీసీఎల్ లాంటి ప్రాజెక్టులతో ఉపాధి కేంద్రంగా మార్చాం.- జనసేన నేత కోసం సీటు త్యాగం చేసిన ఆలపాటిని గెలిపించాల్సిన బాధ్యత జనసైనికులపైనా ఉంది.- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా

పరిచయ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం అక్టోబర్ 8 (వార్తాప్రభ):మచిలీపట్నం కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయకార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. వారం రోజుల క్రితం నియోజకవర్గ పర్యటనకు వచ్చినపుడు డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి, బందరు పోర్టు పూర్తికి హామీ ఇచ్చారు. ఆ మేరకు పర్యటనలు కూడా నిర్వహించారు. అదే సమయంలో బీపీసీఎల్ ద్వారా ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధమయ్యారు. ఇంత చేసిన ముఖ్యమంత్రి వారికి ఎమ్మెల్సీ సీటును బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. నియోజకవర్గంలో దాదాపు 15 వేలకు పైగా గ్రాడ్యుయేట్ ఓటర్లున్నారు. ప్రతి ఓటు కూడా నమోదు చేయించే బాధ్యతను కూటమి నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని విన్నవించారు. సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసేందుకు చూపిన చొరవ అభినందనీయం. అంతకు మించిన స్థాయిలో ఇప్పుడు ఓట్లు వేయించాలన్నారు. నవంబర్ 6 వరకు ఓట్ల నమోదుకు అవకాశం ఉందని, డిసెంబరులో మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఏ వారానికి ఆ వారం టార్గెట్ పెట్టుకుని ఓటర్లను నమోదు చేయించాలన్నారు. అదే సమయంలో ఓటర్ నమోదుకు సచివాలయ సిబ్బందిని కూడా వినియోగించుకోవాలన్నారు. ఓటరు నమోదు ప్రక్రియను ఎంత సమర్థవంతంగా నిర్వహించగలమో, మన సత్తా ఏంటో చూపించాలని అన్నారు. ఉద్యోగాల కోసం, ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని సైతం ఓటర్లుగా నమోదు చేయించాలని, వారితో ఓటు వేయించాలని సూచించారు. నాదెండ్ల మనోహర్ గారి కోసం సీటు త్యాగం చేసిన ఆలపాటి రాజాను గెలిపించుకోవలసిన బాధ్యత జనసైనికులు కూడా తీసుకోవాలన్నారు. తద్వారా సీటు త్యాగం చేసిన ఆలపాటి రాజాను గౌరవించుకుందామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్చూరు అశోక్ బాబు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, వేద వ్యాస్, కొనకళ్ల బొల్లయ్య, దూలిపాళ్ల గోపీ చంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ, రైతు సంఘం అధ్యక్షులు సత్యన్నారాయణ ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరదలకు నష్టపోయాం ఆదుకోండి

- నష్ట పరిహారం ఇప్పించాలని మత్స్యకారుల నిరసన
- సొసైటీలో అవకతవకల ఆరోపణలు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):- కృష్ణా నది వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులకు పరిహారం ఇప్పించాలని కోరుతూ దామూలూరులో మత్స్యకారులు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల సంబంధించిన వరదల కారణంగా నదీ పరివాహక ప్రాంతమైన దామూలూరు గ్రామంలోని మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు.

చేపల వేట సాగిస్తూ జీవనం సాగిస్తున్న వారు జీవన భృతిని కోల్పోయి అష్ట కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు ప్రకటించిన వరద నష్టం ఇప్పటివరకు అందలేదని స్థానిక మత్స్యకారులు మంగళవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానికంగా 90 మంది చేపల వేటతో జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. దామూలూరు ఫిషర్ మెన్స్ సొసైటీలో సభ్యులుగా కూడా ఉన్నారని తెలిపారు. ఇటీవల కృష్ణా నది వరదల వల్ల మత్స్యకారుల పడవలు, వలలు ధ్వంసమై తీవ్రంగా నష్టపోయినట్లు వివరించారు. ప్రభుత్వం నుంచి పరిహారం కొందరికి మాత్రమే అందిందని, మిగిలిన వారికి ఇప్పటివరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పడవలు,వలలు దెబ్బతినడంతో చేపల వేట నిలిచిపోయి జీవనోపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పరిహారం కోసం సొసైటీ అధ్యక్షుడిని అడిగితే ఇదిగో అదిగో అని కాలయాపన చేసి ఇప్పుడు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని ఆరోపించారు. సొసైటీలో అవత అవకలు జరిగినట్లు తమకు అనుమానం ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్పందించి తమకు పరిహారం ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో దామూలూరు మత్స్యకార కుటుంబాలు పాల్గొన్నాయి.

మండల సాధారణ సర్వసభ్య సమావేశం మధ్యలో వాయిదా

చేజర్ల అక్టోబర్ 08 (వార్తాప్రభ) మండల కేంద్రమైన చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరగవలసిన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో విజయలలిత తెలిపారు.వాయిదాకి గల కారణాలు ఆమే వివరిస్తూ మండల సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 జరగవలసి ఉండగా ముందుగా సంబంధిత అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం పంపడం జరిగిందని పేర్కొన్నారు.కానీ అదే రోజు ఆ సమయానికి మండలంలోని మొత్తం పదిమంది ఎంపీటీసీలకు గాను ఆరుగురు ఎంపీటీసీలు హాజరై వారిలో ముగ్గురు ఎంపీటీసీలు సీనియర్ అసిస్టెంట్ సమక్షంలో హాజరు రిజిస్టర్ లో సంతకాలు చేసి సర్వసభ్య సమావేశం లేటు అవుతుందనే కారణంతో ఆ ముగ్గురు ఎంపిటిసిలు అక్కడి నుంచి వెళ్ళిపోయినట్లు సమాచారం. సర్వసభ్య సమావేశంలో సంఖ్యా బలం లేని యెడల సర్వసభ్య సమావేశం జరపరాదు అంటూ వావిలేరు టిడిపి నాయకులు రాంబాబు అడగడంతో అక్కడ కొంత గందరగోళం అయోమయం లో పడ్డట్లు అయినది.సర్వసభ్య సమావేశాన్ని సమావేశం మధ్యలోనే వాయిదా వేసినట్లు ఇన్చార్జి ఎంపీడీవో విజయ లలిత తెలిపారు.ఈ సర్వసభ్య సమావేశంలో ఆ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

యుఫోరియాలో భూమిక కీలక పాత్ర

టాలీవుడ్ డైరెక్టర్ గుణశేఖర్ కాంపౌండ్ నుంచి కొత్త సినిమా వస్తుందని తెలిసిందే. యుఫోరియా టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ షార్ట్ టైటిల్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. హోం బ్యానర్ గుణ హ్యాండ్ మేడ్ ఫిలిమ్స్‌పై నీలిమ గుణ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి చాలా కాలానికి ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. మళ్లీ 2 దశాబ్దాల తర్వాత కాంబినేషన్ రిపీట్ కాబోతుంది. ఒక్కడు డైరెక్టర్ గుణ్ శేఖర్, హీరోయిన్ భూమిక మరోసారి ఈ సినిమాకు కలిసి పనిచేస్తున్నారు. యుఫోరియాలో భూమిక కీలక పాత్రలో నటిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్టర్‌ను షేర్ చేస్తూ పరోక్షంగా ఈ విషయంపై హింట్ ఇచ్చేసిందని తెలుస్తుండగా.. భూమిక ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది సస్పెన్స్ నెలకొంది. భూమిక చివరగా అనుపమ్ పరమేశ్వరన్ లీడ్ రోల్ పోషించిన సినిమాలో నటించింది. గుణశేఖర్ ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని సరికొత్త కథాంశంతో యూత్ ఫుల్ సోషల్ డ్రామాగా సమకాలీన సామాజిక సమస్యల నేపథ్యంలో యుఫోరియా తెరకెక్కిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

నిధి అగర్వాల్.. పట్టుచీరలో చందమామలా..

నిధి అగర్వాల్ ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫోటోషూట్లతో అభిమానులను కట్టిపడేస్తోంది. ఇటీవల షేర్ చేసిన ఫొటోలలో ఆమె సంప్రదాయ చీరలో పట్టు చీర కట్టుకుని, అందమైన ఆభరణాలు ధరించి కనిపిస్తోంది. ఆమె పసుపు రంగు చీరలో, విభిన్నమైన ఆభరణాలతో తన అందాన్ని మరింత హైలైట్ చేయడం జరిగింది. నిధి సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌తో తన అభిమానులను మరోసారి అలరించింది. ఈ ఫోటోల్లో నిధి అగర్వాల్ సంప్రదాయ లుక్‌కి తోడు, ఆమె పెట్టుకున్న గజరాలు, అందమైన నగలు ఆమెను మరింత రాచరికమైన లుక్‌కి చేరువ చేశాయి. సోషల్ మీడియాలో ఆమె అభిమానులు ఈ లుక్‌కి ఫిదా అయ్యారు.

హైస్కూల్ విద్యార్థులకు షార్ శాస్తవేత్తల ప్రశంస!

పొదలకూరు అక్టోబర్ 08 (వార్తాప్రభ) అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా గత నెలలో నిర్వహించిన స్పేస్ క్విజ్ పోటీల్లో మండల స్థాయిలో ప్రథమ, తృతీయ స్థానాలు సాధించిన ఎనిమిదో తరగతి విద్యార్థి కే వెంకటేశ్వర్లు, తొమ్మిదో తరగతి విద్యార్థి ఏ నంతోష్ లను, వారికి మార్గదర్శకత్వం వహించిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఏ.వి సుధాకర్ ను మంగళవారం నెల్లూరు లోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందజేసి, నన్మానించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సనత్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా స్థాయిలో పాఠశాలకు గుర్తింపు రావటం పట్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. శ్రీహరికోట షార్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీకాంత్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు సైన్స్ ఉపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలలో షార్ మేనేజర్ శేషారెడ్డి, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, డిఎస్ఓ కరుణాకర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ డీఈఈ గా జాకీర్ హుస్సేన్ బాధ్యతలు!

పొదలకూరు అక్టోబర్ 08 (వార్తాప్రభ) గృహ నిర్మాణ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా ఎండీ జాకీర్ హుస్సేన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన వెంకటగిరి నుండి సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు అందించే ఇళ్ల నిర్మాణాల విషయంలో అర్హులైన పేదలందరికి సమన్యాయంగా సేవలందిస్తానన్నారు.

నటరాజ అలంకారంలో కన్యకా పరమేశ్వరి

అనుమనముద్రంపేట అక్టోబర్ 08 (వార్తాప్రభ) మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని శ్రీకృష్ణ మందిరంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నటరాజ అలంకారంలో కన్యకా పరమేశ్వరి దర్శనమిచ్చారు అమ్మవారికి కావలసిన పూజా సామాగ్రిని ఉభయ దాతలు రాజా వెంకటస్వామి కుమారులు రాజా సుబ్బారావు రాజా హజరత్ అయ్యా సరళ కుమారులు కొవ్వవరపు మధుసూదన్ రావు లుఅందజేశారు ఈ సందర్భంగా పూజారి అమ్మవారిని అలంకరించారు.ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోల్తా పడిన వ్యాన్.. 12 మందికి తీవ్ర గాయాలు

కాంచీపురం తమిళనాడులోని కాంచీపురం సమీపంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శాంసంగ్ ఫ్యాక్టరీ కార్మికులు ప్రయాణిస్తున్న టాటా ఏస్ వాహనం ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో దాదాపు 12మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను శ్రీపెరుంపత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విలువైన అమ్మ పలుకులు

మనసులోని మమతను
నోటిలోని మాటను
పదిలం చేసుకొనుము
మనిషికున్న విలువను
విలువైన స్నేహమును
పవిత్ర బంధాలను
జారవిడుచుకోరాదుజి
బ్రతుకులో విలువలను
కన్నవారి కలలను
వారికున్న ఆశలను
పెడచెవిని పెట్టరాదు
మహనీయుల సూక్తులను
పనికి వచ్చే పనులను
ఉపకరించు మనుషులను
ఎన్నడూ మరువబోకు
బుద్ధి చెప్పు గురువులను
మంచి చేయు తరువులను
గొంతు తడుపు చెరువులను
నిర్లక్ష్యం చేయకు
మేలుకోరు వ్యక్తులను
ఇంటిలోని వృద్ధులను
వారి చెప్పు సుద్దులను
చులకనగా చూడకు
జగతిలోని వనితలను

-గద్వాల సోమన్న,
9966414580

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బిఆర్ఎస్ నాయకులు వెంగళరావు

కూకట్ పల్లి,అక్టోబర్8(వార్తాప్రభ):కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని 121 డివిజన్ కూకట్ పల్లి రామాలయం వద్ద అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గన్న కూకట్ పల్లి బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగళరావు, సీరసానగళ్ల రామారావు, చైతన్య యాదవ్ సంతోష్ యాదవ్ ,మల్లేష్ యాదవ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి,అక్టోబర్8 (వార్తాప్రభ):కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్ పల్లి రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాతకి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాధవరం రోజా దేవితో పాటు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య యాదవ్,సంతోష్ యాదవ్, మల్లేష్ యాదవ్,విశాల్, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

"మృతురాలి కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేసిన" ఎమ్మెల్యే మందుల సామేలు

అడ్డగూడూరు: అక్టోబర్ 08(వార్త ప్రభ) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలో మానాయికుంట గ్రామానికి చెందిన బోడ అవిలమ్మ గత కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా మూసి కాలువలో పడి మరణించడం జరిగింది. వరద బాధితుల సహాయం కింద బోడ అవిల్లమ్మ కుటుంబానికి ప్రభుత్వం తరపునుంచి 5 లక్షల రూపాయల చెక్కును అందజేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

"మృతుని కుటుంబాన్ని పరామర్శించిన" మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

అడ్డగూడూర్: అక్టోబర్ 08 (వార్త ప్రభ) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పిల్లి సుందర్ అన్న కొడుకు పెళ్లి సతీష్ గత కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. మంగళవారం దశదినకర్మ సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ హాజరై మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మేఘారెడ్డి, పూల పెళ్లి జనార్దన్ రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు, చిప్పలపల్లి మహేందర్ నాథ్, ఉప్పలయ్య, గంగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు మృతి

కదిరి అక్టోబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాలు మేరకు ఓబుల రెడ్డిపల్లి సమీపంలోని పొలిమేరమ్మ గుడి సమీపంలో మిట్ట దగ్గర ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.

హైదరాబాద్, అక్టోబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాలకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలలో సి.ఎస్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి వాణి ప్రసాద్ ఉద్యోగస్తులతో కలసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను సచివాలయ ప్రాంగణంలో నిర్వహించడం పట్ల సి.ఎస్ ఆనందం వ్యక్త పరిచారు.

ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత ఏకంబరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- ఆలయ కమిటీ చైర్మన్ పివి శ్రీరమణ ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా అలంకరణ...
- ఆరవ రోజు అన్నపూర్ణగా కామాక్షమ్మ దేవి అలంకరణ.. అన్న ప్రసాద కార్యక్రమం

కూకట్ పల్లి,అక్టోబర్8(వార్తాప్రభ):కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 3 లో గల శివాలయంలో గల శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి దేవాలయంలో గత ఆరు రోజులుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ పివి శ్రీరామణ ఆధ్వర్యంలో అమ్మవారిని ఆరు రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం అమ్మవారిని కామాక్షి దేవిని అన్నపూర్ణగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాభవాని మాత మండపాన్ని సందర్శించిన జిల్లా గణేష్ నేత

కూకట్ వల్లి,అక్టోబర్8(వార్తాప్రభ)శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో గల ఎన్ టి ఆర్ నగర్ లో జై మాత ది యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నెలకొల్పిన దుర్గాభవని మాత మండపాన్ని జిల్లా గణేష్ నేత దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి నవరాత్రులలో భాగంగా ప్రతి రోజు ఒక విశిష్ట పూజాకార్యక్రమంలో ఈ రోజు కుంకుమార్చన నిర్వహించడం ఈ కార్యక్రమంలో మహిళలతోపాటు భవాని దీక్ష తీసుకున్న యువకులు కూడ పెద్ద ఎత్తున పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాల మంచి పరిణామం

అన్నారు. ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన కాలనీ వాసులు ప్రత్యేకించి ధన్యవాదములని,, దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండి సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు సందీప్, సాయి, నాగరాజు, సూరి, మహేష్, గణేష్ గౌడ్, లోకేష్ , రవి, అరుణ గౌడ్ తోపాటు మహిళాలి యువకులు , కాలనీ పెద్దలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అలరించిన మైథిలి కిదాంబి బృంద వీణ కచేరి

శేరిలింగంపల్లి,అక్టోబర్ 8 (వార్తాప్రభ):మాదాపూర్ లోని శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా బతుకమ్మ మరియు దసరా ఉత్సవాల సందర్భంగా మంగళవారం మైథిలి కిదాంబి బృందం వీణ కచేరి ఎంతగానో అలరించింది. శారద,కుమారి సాహితి,మహతి,కుమారి మనస్విని,కుమారి మనోజ్ఞ,కుమారి అలేఖ్య, మాస్టర్ మిహిర్,సతీష్ కుమార్ రిథమ్

పాడ్స్,మృదంగం సహకరించారు.బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారులూ హేమ బృందం కుమారి హర్షిత,కుమారి ముక్త ప్రదర్శించిన అంశాలు గణేశ కృతి,నంది చోళం,చాముండేశ్వరి దేవి స్తుతి,దేవి కృతి,నటనం అదినార్,తిల్లాన మరియు సుస్మిత మిశ్ర శిష్య బృందం ఒడిసి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించాయి.

మైనార్టీల సమస్యలపై పోరాటానికి నూతన కమిటీలు ఏర్పాటు

ధర్మవరం, అక్టోబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి) ధర్మవరంలో ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రోషన్ జమీర్ మాట్లాడుతూ. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నూతన కమిటీల ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల సమస్యలపై ప్రభుత్వంతో పోరాడుతామన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో అమలవుతున్న సాగునీటి సంఘాల వ్యవస్థ దేశానికే ఆదర్శం

కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కె.ఆర్.ఎం.బి.) కృష్ణా బేసిన్ విజయవాడలోనే ఏర్పాటు చేయాలి

బెంగళూరులో ఈరోజు జరిగిన దక్షిణ భారత ఎస్.కె.ఎం. నాయకుల ముగింపు లిసమావేశంలో వెల్లడించిన ఎ.పి. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

బెంగళూరు కర్ణాటక, బెంగళూరులోని గాంధీభవన్లో దక్షిణ భారత సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం.) నాయకుల సమావేశము నిన్న, ఈరోజు జరిగింది. ఈ సమావేశంలో దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలనుంచి రాష్ట్రస్థాయి వివిధ రైతు సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఈ రోజు రాష్ట్ర ప్రతినిధిగా పాల్గొన్న సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఆంధ్రప్రదేశ్లో అమలవుతున్న సాగునీటి సంఘాల వ్యవస్థమీద పూర్తి స్థాయిలో ఒక నివేదికను, కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కె.ఆర్.ఎం.బి.) ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయాలని ఒక వినతిపత్రాన్ని ఎస్.కె.ఎం. జాతీయ నాయకులు డాక్టర్ సుదర్శన్పల్లు సభావేదికపై అందజేశారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ-దిశ నిర్దేశంతో భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా 1997లో ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య చట్టం ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా నీటి సంఘాలను ఏర్పాటు చేసి రైతుల పొలం దగ్గరనుంచి నీటి పారుదల ప్రాజెక్టులవరకు నీటి యాజమాన్యాన్ని పర్యవేక్షణను రైతులకు అప్పజెప్పారని తెలిపారు. గత వై.సి.పి. ప్రభుత్వం 2019-2024 లో జలవనరుల రంగాన్ని నిర్వీర్యం చేసి నీటి సంఘాల వ్యవస్థను రద్దుచేసిందని 2024 లో ఆంధ్రప్రదేశ్లో ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత సెప్టెంబరు మాసంలో జి.ఓ. ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా 6149 నీటి వినియోగదారుల సంఘాలను, 245 డిస్ట్రిబ్యూటరీ కమిటీలను, 53 ప్రాజెక్టు కమిటీలను ఏర్పాటు చేసి 40 రోజుల్లో ఎన్నికలు జరపాలని నిర్ణయించిందని తెలిపారు. ఇదే నీటి సంఘాల వ్యవస్థ 2014- 2019 లో పకడ్బందీగా అమలు జరుగటంవలన నీటి యాజమాన్యంలో రైతుల భాగస్వామ్యం ఎక్కువగా ఉండటం వలన నీటి సంఘాల ప్రతినిధులు నీరు-చెట్టు కార్యక్రమంలో చెరువుల పూడికతీత, చెక్ డ్యాంల నిర్మాణం, కాలువల పూడికతీత, పంటకుంటల నిర్మాణం తదితర పనులను చేయటం వలన రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల ఎకరాలు ఆయకట్టు అదనంగా స్థిరీకరించబడిందని 90 టి.ఎం.సి.లు భూగర్భజలాలు అదనంగా స్థిరీకరించబడ్డాయని దీనివలన అప్పటి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వంనుంచి 9 మెరిట్ స్కాచ్ అవార్డులు వచ్చాయని, ఆంధ్రప్రదేశ్లో అమలవుతున్న ఈ సాగునీటి సంఘాల వ్యవస్థ భారతదేశానికే ఆదర్శమని, ఈ వ్యవస్థను ఆదర్శంగా తీసుకుని ఇప్పటికే దక్షిణాదిన కర్ణాటక రాష్ట్రం అమలు చేస్తోందని ఈ వ్యవస్థను మిగిలిన రాష్ట్రాల్లో కూడా అమలు చేయవలసిన అవసరం వుందని సభ దృష్టికి తీసుకువచ్చారు.అట్లాగే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం గోదావరి యాజమాన్య బోర్డు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్లోను, కృష్ణానదీ యాజమాన్యబోర్డు ఆంధ్రప్రదేశ్లోని విజయవాడలో ఏర్పాటు చేయటానికి నిర్దేశిస్తే గత వై.సి.పి. ప్రభుత్వం కృష్ణానదీ యాజమాన్యబోర్డు కె.ఆర్.ఎం.బి. ప్రధాన కార్యాలయాన్ని కృష్ణా బేసిన్, గోదావరి బేసిన్ దాటి విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుందని దానిని పునఃసమీక్షించి తెలంగాణ రాష్ట్రానికి కూడా అభ్యంతరం లేని రైల్ రోడ్డు కనెక్టివిటీ వున్న విజయవాడలోనే ఏర్పాటు చేయటానికి కృషి చేయాలని ఎస్.కె.ఎం. జాతీయ నాయకత్వానికి సూచించారు. అట్లాగే ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో వున్న ఆంధ్రప్రదేశ్ ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి నిర్మాణంలో వున్న నీటి పారుదల ప్రాజెక్టులన్నిటికి కేంద్రంలోని ఎ.ఐ.బి.పి. స్కీమ్ ద్వారా నిధులు మంజూరు చేయాలని, ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం ప్రకటించిన 15వేల కోట్ల నిధులను వెంటనే ఆంధ్రప్రదేశ్కు కేటాయించటానికి కృషి చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీని మీద ఎస్.కె.ఎం. జాతీయ నాయకులు డా? సుదర్శన్పల్ స్పందిస్తూ ఈ విషయాలను కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకువెళ్ళి ఆంధ్రప్రదేశ్ రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

కలెక్టర్ ను కలిసిన నల్లాని రాజేశ్వరి

అనంతపురము, అక్టోబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి, కవయిత్రి, సామాజికవేత్త, కేంద్ర ప్రభుత్వ ''రాజ్యమహిళా సమ్మాన్'' అవార్డు గ్రహీత, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి మంగళవారం జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ ను కలిసారు. కలెక్టరేట్ లోని ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తాను రచించిన వ్యాసాల సంపుటి "సాధికారత", స్వీయ కవితాసంపుటి "బంగారుతల్లి" పుస్తకాలను కలెక్టర్ కు బహుకరించారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలికావిద్య, మహిళా సాధికారత కోసం తాను చేస్తున్న కార్యక్రమాలను నల్లాని వివరించారు. గతంలో తాను జిల్లా బాలల సంక్షేమ సమితి (సిడబ్ల్యుసి) ఛైర్ పర్సన్ గా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు, అనాథ పిల్లల సంరక్షణ, వీధిబాలల సంక్షేమానికి చేసిన కృషిని ప్రత్యేకంగా నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నల్లాని సేవలను ప్రశంసించారు. ఆమె వెంట ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సిఇఓ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు వున్నారు

హిందూ ముస్లిం సమైక్యతకు ప్రతీక కడప అమీన్ పీర్ దర్గా

● 11వ పీఠాధిపతి సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్

విజయవాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : ఆస్థాన ఏ మగ్దూము ల్లాహి అమీన్ పీర్ దర్గా కడప 11వ పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్ మహమ్మద్ ఉల్ హుస్సేన్ చిష్టి ఉల్ ఖాదిరి మహాత్ములు మంగళవారం విజయవాడ రాజరాజేశ్వరిపేట లో వున్నా తన శిష్యుడు షేక్ ఖాజా స్వగృహానికి విచ్చేసారు.సయ్యద్ షా ఆరిఫుల్లా మాలిక్ శిష్య బృందం వేలసంఖ్యలో హాజరయ్యారు. 11వ పీఠాధిపతి సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్ వారి అశీసులు పొందారు తదనంతరం సర్వమానవాళి కోసం దేశం రాష్ట్రం ఎల్లవేళల సుఖశాంతులతో వర్ధిలాల్లని ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. కడప పెద్ద దర్గా ఉరుసు మహోత్సవాలు వచ్చే నెల 16న ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు ఈ యొక్క ఉరుసు మహోత్సవాలకు అశేష జనావళి తరలిరావాలని అరీఫుల్లా మాలిక్ పిలుపునిచ్చారు. ప్రతిసంవత్సరం జరిగే ఉరు-సు మహోత్సవాలలో బాలీవుడ్ ,టాలీవుడ్ సినీ హీరోలు ,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ,రెండు తెలుగు రాష్ట్ర ల మంత్రులు ,కేంద్రమంత్రులు విచేసినట్లే ఈసంవత్సరం కూడా పాల్గొనటం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమములో షేక్ ఖాజా,రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వున్నా అరీఫుల్లా మాలిక్ శిష్యబృందం తదితరులు పాల్గొన్నారు.

రవితేజ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి "గురుబ్రహ్మ" అవార్డు

కోడూరు,అక్టోబరు 8 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా కోడూరు మండలం కోడూరు గ్రామం లోని రవితేజ ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కొరివి అనిల్ కుమార్ "గురుబ్రహ్మ" అవార్డు ను స్వీకరిం చారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 5 న జరుపుకునే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దే అధ్యాపకులను గుర్తించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం ఆనంద్ రిజెన్సీలో జరిగిన ఒక సన్మాన కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎడ్యుకేషన్ స్పెషల్ విద్యారంగం పత్రిక వారు రవితేజ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కొరివి అనిల్ కుమార్ కు గురుబ్రహ్మ అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డును నన్నయ యూనివర్శిటీ రిజిస్ట్రార్ జి. సుధాకర్, తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధి కారి కె. వాసుదేవరావు, ఆదిత్య విద్యా సంస్థల డైరక్టర్ గంగిరెడ్డి కొరివి అనిల్ కుమార్ కు మెమెంటో, శాలువా, మెడల్, పూల దండ వేసి సత్కరించారని రవితేజ పాఠశాల డైరక్టర్ వల్లభనేని వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రవితేజ పాఠశాల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు వీరికి అభినందనలు తెలియజేశారు.

మూల నక్షత్రం రోజున సరస్వతి మాతకు ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పణ

● ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలోనూ మూడు క్యూ లైన్ల ద్వారా అనుమతుల మేరకు అమ్మవారి దర్శనానికి వెసులుబాటు ● అందరికీ సర్వదర్శనమే ● వీఐపి, వీవీఐపీ, అంతరా లయ దర్శనాల బంద్ ● సమయానుకూలంగా ట్రాఫిక్ నియంత్రణ ● సామాన్య భక్తులకు ఇబ్బందులు ఉండవు ● దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

విజయవాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున మూలా నక్షత్రం తిధి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఇంద్రకీలాద్రి దిగువున ఉన్న మోడల్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దసరా ఉత్సవాల నిర్వహణ ప్రత్యేక అధికారి రామచంద్రమోహన్, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, దుర్గగుడి ఈవో కె.ఎస్.రామారావులతో కలిసి మంత్రి మాట్లాడారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అత్యంత కీలకమైన అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల రద్దీని నియంత్రించడంతో పాటు వారికి సులభతరమైన దర్శనం కల్పించేందుకు సేవలందిస్తున్న వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు భక్తులకు అందిస్తున్న త్రాగునీరు, పాలు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలను కూడా మొత్తం ఐదు క్యూలైన్లల్లో ఉన్న అవసరమైన ప్రతి భక్తుడికి అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలోనూ మూడు క్యూ లైన్ల ద్వారా అనుమతుల మేరకు అమ్మవారి దర్శనానికి వెసులుబాటు కల్పిస్తామన్నారు. ఏ ఒక్క భక్తుడు కూడా ఇబ్బంది పడకూడదని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను అనుసరించి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. లక్షల్లో తరలిరానున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా కొండపై సౌకర్యాలను పెంచామన్నారు. సాధారణ సందర్భాల్లో ఉండే దర్శనం టికెట్ల ధరలు బుధవారంనాడు ఉండబోవన్నారు. మూలా నక్షత్రం రోజున అమ్మవారి దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడు వీఐపి దర్శనం మాదిరిగానే ఎటువంటి రుసుము చెల్లించకుండా సంతృప్తికర దర్శనం పొందేందుకు దేవదాయ శాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. బుధవారం తెల్లవారుజామున మూడు గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం 2-3 గంటల మధ్య గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీసమేతంగా ఇంద్రకీలాద్రికి చేరుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. కార్యక్రమానికి రావాలని దేవాదాయ శాఖ తరపున ఇప్పటికే ముఖ్యమంత్రిని ఆహ్వానించామన్నారు. మూలా నక్షత్రం నేపథ్యంలో ఎవరికీ కూడా అంతరాలయ దర్శన ప్రవేశం ఉండదన్నారు. ముఖ్యమంత్రి భద్రతా విభాగ కార్యాలయం సూచించిన కొద్దిమంది ప్రజా ప్రతినిధులకు మాత్రమే అంతరాలయ దర్శనం ఉంటుందన్నారు. దర్శనం అనంతరం వేద పండితులు చంద్రబాబుకు తీర్థ, ప్రసాదాలు వేదాశీర్వచనం అందజేస్తారన్నారు. ఇటీవల నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడి సంభవించిన ప్రమాదం తాలుకూ ఫొటో ఎగ్జిబిషన్ ప్రదర్శిస్తామని, సమయాభావాన్ని బట్టి ము-ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తారని చెప్పారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రాక సందర్భంగా నగరంలో కొన్ని ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. డైనమిక్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా సమయానుకూలంగా ఈ ఆంక్షలు ఉంటాయన్నారు. కనకదుర్గా ఫ్లైఓవర్‌పై ఎటువంటి ఆంక్షలు లేవని వివరించారు. కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఉన్న ఫ్లైఓవర్‌పై రాకపోకలు పూర్తిగా నిషేధిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 4500 మంది పోలీసులు శరన్నవరాత్రి ఉత్సవాలలో విధులు నిర్వహిస్తుండగా మరొక 1100 మంది పోలీసులు 110 హోల్డింగ్ టీంలుగా విధులు నిర్వహిస్తారని తెలిపారు.

అల్ట్రా సౌండ్ స్కానింగ్ పై పటిష్ట నిఘా: కలెక్టరు మహేష్

అమలాపురం,అక్టోబరు 8 (వార్తాప్రభ) :గర్భస్థ పిండ ఆరోగ్యం పరిశీలనకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణను,వెల్లడి, లింగ ఎంపిక నిషేధంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. స్కానింగ్ ఫారం ఎఫ్ వివరాలను నమోదు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడిని అరికట్టేలా అధికారులు డేకాయ్ ఆపరేషన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లింగం నిర్ధారణను వెల్లడించడం నిషేధమని,డేకాయి నిర్వహించి స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ ఫలితాలు వెల్లడించే వారిని కఠినంగా శిక్షించాలని ఆల్ట్రా స్కానింగ్ సెంటర్ యజమానులకు చట్టంపై అవగాహన తోపాటు శిక్షణ ఇవ్వాలని జిల్లాలోని ప్రైవేట్ వైద్యులను సమావేశ పరిచి చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే చట్ట ఉల్లంఘన హెచ్చరికలు జారీ చేయాలన్నారు.జిల్లా స్థాయి టోల్ ఫ్రీ నెంబర్ 24గంటలు పనిచేయాలని సమాచారం ఇచ్చిన వెంటనే చర్యలకు ఉపక్రమించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. అబార్షన్ కొరకు డాక్టర్లు విధిగా అనుమతులు పొందాల్సిందేనని జిల్లా కలెక్టర్ చెప్పారు.లింగ నిర్ధరణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రజలకు తెలియపరచాలన్నారు. గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అబార్షన్ చేయించుకోడానికి వెళ్లే వారిపై నిఘా ఉంచాలన్నారు. అబార్షన్ కు సంబంధించిన ఔషధాల వినియోగంలో విధిగా డాక్టర్ల పిస్క్రిప్షన్ ఉండాలన్నారు. ఔషధాలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు నియంత్రణ ఉండాలని గైనికాలాజిస్ట్ పిస్క్రిప్షన్ ఉన్న వారికే ఔషధాలు విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్ పునరుద్ధరణపై పక్కాగా పరిశీలన ఉండాలన్నారు. చట్టంపై అవగాహన కల్పించే విధంగా స్కానింగ్ కేంద్రాలు బస్టాండ్ పబ్లిక్ ప్రదేశాలలో ప్రచార పత్రాలు, గోడపత్రాలు ప్రదర్శించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణను వెల్లడిస్తే సదరు వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. నిజాయితీ, మానవతా దృక్పథంతో అధికారులు పనిచేయాలన్నారు. ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో డి సి హెచ్ ఎస్ కార్తీక్, డి ఎం అండ్ హెచ్ఓ దుర్గారావు దొర, అదనపు డిఎంహెచ్ఓ సీహెచ్‌వీ భరత లక్ష్మి, డి ఐ ఓ సత్యనారాయణ, డిఐపిఆర్ఓ కె లక్ష్మీనారాయణ, అడిషనల్ ఎస్పీ ప్రసాద్, డాక్టర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై దేవదేవుడు.. పోటెత్తిన భక్తజనం

తిరుమల,అక్టోబరు 8 (వార్తాప్రభ) : కలియుగ ప్రత్యక్షదైవం, దేవదేవుడు తన ఇష్ట వాహనమైన గరుత్మంతునిపై తిరుమాడవీధుల్లో విహరించారు. ఈ సేవలో మూల విరాట్‌ని అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, శ్రీవేంకటేశ్వర సహస్రమాల... తదితర వెలకట్టలేని ఆభరణాలతో ఉత్సవమూర్తిని అలంకరించడం విశేషం. కలియుగ ప్రత్యక్షదైవం, దేవదేవుడు తన ఇష్ట వాహనమైన గరుత్మంతునిపై తిరుమాడవీధుల్లో విహరించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని చూసి ఆధ్యాత్మిక తన్మయత్వం చెందారు. వేంకటగిరులు గోవింద నామస్మరణతో మార్మోగాయి. సాక్షాత్తు వేంకటనాథుడే తన అనుంగు వాహనంపై తమను దీవించేందుకు రావడంతో భక్తుల ఆనందానికి అవధుల్లేవు. ఈ సేవలో మూల విరాట్‌ని అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, శ్రీవేంకటేశ్వర సహస్రమాల... తదితర వెలకట్టలేని ఆభరణాలతో ఉత్సవమూర్తిని అలంకరించడం విశేషం. గరుడునిపై మలయప్పస్వామిని దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని విశ్వాసం. సౌపర్ణుడు అంటే విశేషమైన రెక్కలు కలవాడు. తన తల్లి వినత దాస్యాన్ని అంతంచేసేందుకు అమృతభాండం తెచ్చిన కార్యశీలి. పక్షుల్లో రాజు వంటివాడు. అందుకే శ్రీమహావిష్ణువు గరుత్మంతుడిని వాహనంగా చేసుకున్నాడు. వైకుంఠంలో ఉన్న క్రీడాద్రిని భువిపై తీసుకువచ్చిన మహాబలవంతుడు. వైష్ణవాలయాల్లో మూలవిరాట్‌కు అభిమ-ఖంగా ముకుళిత హస్తాలతో గరుత్మంతుడు ఉంటాడు.

వైకుంఠ లోకాత్ గరుడేన విష్ణోః
క్రీడాచలో వేంకటనామధేయ
అనీయ చ స్వర్ణముఖి సమీప
సంస్థాపితో విష్ణునివాసహేతో!

వైకుంఠంలోని క్రీడాద్రిని ఆదివరాహస్వామి ఆజ్ఞ మేరకు గరుత్మంతుడు సువర్ణముఖి నది సమీపంలోకి తీసుకువచ్చి ప్రతిష్టించాడు. అందుకనే కలియుగంలో సాక్షాత్తు వైకుంఠం నుంచి తీసుకువచ్చిన నివాసం కనుక శ్రీవేంకటేశ్వరస్వామి ఇక్కడే నివాసం ఏర్పరచుకొని తన భక్తులకు నిరంతరం దయామృతం ప్రసాదిస్తున్నాడు. గరుడవాహన వైభవాన్ని అన్నమయ్య ఇలా కీర్తించాడు.

పల్లించిన నీ పసిడి గరుడనని
కెల్లున నీవెక్కిన యపుడు
ఝల్లనె రాక్షస సమితి నీ మహిమ
వెల్లి మునుగుదురు వేంకటరమణా

ఓ గోవిందా! జీను వేసి వున్న బంగారు గరుడినిపై నీవు అధిష్ఠించిన సమయంలో రాక్షసుల గుండెలు భయంతో వణికిపోతాయి. అందరూ నీ మహిమలో మునిగిపోతారు స్వామీ!

పాపము నుండి శాపము లోనికి కాక

● పాపము నుండి పరిశుద్ధతలోనికి వెళ్ళండి- సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు ● ముగిసిన యువజన మహోత్సవాలు

కాకినాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : నేటి యువత "సెల్ ఫోన్" ద్వారా చాటింగ్ , డేటింగ్ చేసి సమాజంలో నుండి నుండి చీకటిలోనికి వెళ్ళి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు ఆవేదన్ వ్యక్తం చేశారు.స్థానిక ఫెబిన్ కన్వెన్షన్(రాగిరెడ్డి కళాక్షేత్రం)లో జరుగుతున్న సి.వై.ఎఫ్ 27వ యువజన మహోత్సవాలు "సెల్ టు హెల్" మంగళవారంతో ముగిశాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మూర్తి రాజు మాట్లడుతూ పాపము నుండి శాపములోనికి కాక పాపము నుండి పరిశుద్ధతలోనికి రండి అని యువతకు పిలుపునిచ్చారు.సెల్ ఫోన్ ద్వారా యువత భవిష్యత్ నాశనం చేసు కుంటున్నారని వారికి సెల్ ఫోన్ ఎలా ఉపయోగించాలి? ఎంత వరకూ పరిమితం కావాలి? సెల్ ఫోన్ ఉపయోగించి కొంత మంది విజ్ఞానం ద్వారా సమాజానికి సేవ,వ్యక్తిగత అభివృద్ధి చెందుతుంటే అనేక మంది అజ్ఞానంలోకి వెళ్తున్నారని తెలిపారు. దాదాపు పదిహేను వందల మందితో గత మూడు రోజులుగా సి.వై.ఎఫ్ యువజన మహోత్సవాల్లో సెల్ ఫోన్ వాడకం పట్ల యువతకు అవగాహన కల్పించారు.అదేవిధంగా సామాజిక కార్యక్రమాలు రక్తదాన శిబిరం,జాబ్ మేళా ఏర్పాటు చేశారు. ప్రపంచ సువార్త గాయకులు రెవ.జాన్ జబ రాజ్ ప్రత్యేక ఆకర్షణ నిలిచి ఆయన సంగీతంతో యువతను ఉర్రూతలూగించాయి.క్వీని విక్టోరియా, రాజ్ స్టీఫెన్ శక్తివంతమైన ఆరాధన చేసింది.రేస్ ఆఫ్ పీస్ వర్షిప్ సెంటర్ యూత్ వారు ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. అదేవిధంగా సి.వై.ఎఫ్ సేవలు అభినందిస్తూ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజుకి మిరాకిల్ ఇంజినీరింగ్ అధినేత సహకారంతో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కో-ఆర్డినేటర్ జాన్ విక్లీఫ్, స్టేట్ కో-ఆర్డినేటర్ సి.కె.సింగ్,స్టేట్ కో-ఆర్డినేటర్ దూది పాల్ శ్రీనివాస్,దడాల జాషువా గిరి, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ విజయ భాస్కర్, పెయ్యల నానిబాబు, రాజాల ప్రవీణ్, మచ్చా బుజ్జి బాబు,వల్లూరి నానాజీ,వారా వినోద్,రాజాల సునీల్, తెలుగు రవి జాతీయ, రాష్ట్రీయ,జిల్లా,మండల స్థాయి నాయకులు,తెలంగాణ, కర్ణాటక,తమిళనాడుతో సహా రాష్ట్రంలో వున్న వివిధ జిల్లాల నుండి బొడ్డు యోహాను పెద్దయెత్తున యువతీ యువకులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన బాలత్రిపుర సుందరి

కోడూరు, అక్టోబరు 8 (వార్తాప్రభ) : శ్రీదేవి శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు మంగళ వారం లింగారెడ్డి పాలెం గ్రామంలో వేయించేసి ఉన్న శ్రీ గోకర్ణేశ్వర స్వామి సమేత బాల త్రిపుర సుందరి అమ్మవారు ధనలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలు భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

● కరెన్సీ నోట్లతో దుర్గాదేవికి అలంకరణ

మైలవరం,అక్టోబరు 8 (వార్తాప్రభ) : దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆరోవ రోజు శ్రీమహాలక్ష్మి దేవీ అవతారం లో కనకదుర్గమ్మ దర్శనమిచ్చింది. మైలవరం పట్నంలో శ్రీ దుర్గా భవాని టాక్సీ స్టాండ్ ఓనర్స్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా దేవీ నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 6 వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవీ అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి 18 వేల రూపాయల విలువగల కరెన్సీ నోట్లతో మండపాన్ని అలంకరించి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు.రూ.10,రూ.50, రూ.100 విలువైన కరెన్సీ నోట్లను దండలుగా అల్లి అమ్మవారి మెడలో పూలమాలగా అలంకరించారు.కరెన్సీ నోట్లతో మండపాన్ని అలంకరించారు. ధనలక్ష్మి అవతారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి భక్తులు పూజలు చేశారు. తమ కుటుంబాలను, ప్రజలను ధనలక్ష్మి దేవి కటాక్షించాలని భక్తితో వేడుకున్నారు.

హైకోర్టు కాపీలను ఏపీఎంకి అందిస్తున్న వివోలు

వీరుల పాడు,అక్టోబరు 8 (వార్తాప్రభ) : మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పలువురు వివోలను రాజకీయ కారణాలతో విధుల్లో నుంచి తొలగిం చారు. అనంతరం జరిగిన పరిమాణాలతో తొలగించబడిన వివోలు హైకోర్టులో కేసు దాఖలు చేశారు. కేసు పూర్వపరాలను పరిశీలించి అనంతరం విధుల నుం చి తొలగించిన వీవోలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జడ్జిమెంట్ ఇవ్వటం జరిగింది. జడ్జిమెంట్ కాపీలను ఏపీఎంకు కాపీని వీవోలు అందించారు.

ఈ నెల 10 న వైసీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం: మల్లాది విష్ణు

విజయవాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : వరద బాధితులను ఆదుకోవటంలో విఫలమైన కూటమి ప్రభుత్వ విధానాలను ఎండకడుతూ ఈ నెల 10 న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ నందు నిరసనకు పిలుపునిచ్చినట్లు వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. ఈ మే-రకు ఆయన కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. విజయవాడ నగరాన్ని బుడమేరు వరద ముంచెత్తి నెల రోజులు దాటినా బాధితుల కష్టాలు తీరలేదని మల్లాది విష్ణు ఆరోపించారు. సర్వస్వం కోల్పోయి న బాధితులు పరిహారం కోసం పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసనకు పిలుపునిచ్చిందని.. కావున ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, కోఆర్డినేటర్లు, పార్టీ శ్రేణులు, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వైభవంగా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు..

- ఆరో రోజుకు చేరుకున్న విజయదశమి ఉత్సవాలు..
- వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవార్లు..
- కుంకుమ పూజల్లో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు..

గుడివాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రంగు రంగుల విద్యుద్దీపాల ధగధగలతో పట్టణంలోని పూజా మందిరాలు, ఆలయాలు నూతన శోభను సంతరించు కున్నాయి. ఆరో రోజైన ఈ రోజున అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుంకుమ పూజలు, హోమాలు, లలిత సహస్ర నామ పారాయణలు అన్నదానాలతో ఆలయాలు కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా కుంకుమ పూజల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. నిర్వాహకులు ప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ గంగాపార్వతీ సమేత శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో అమ్మవారిని శ్రీ గాయత్రీ దేవిగా అలంకరించారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థాన ఉపాలయం అయిన శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారు శ్రీ గజలక్ష్మీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చింది. అలాగే జగన్నాధపురం (పాటి మీద)లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నందు వార్షిక శ్రీ రాజ్యలక్ష్మి శరన్నవరాత్రి దసరా సందర్భంగా అమ్మవారిని ఈ రోజు శ్రీ సంతానలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చుచున్నారు. ప్రసిద్ధిగాంచిన శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానం (వేమవరం)లో శ్రీ గజలక్ష్మి దేవి రూపంలో,, ఏడవ వార్డు కొత్తపేట శ్రీ విజయదుర్గా అమ్మవారి దేవస్థానంలో శ్రీ ధనలక్ష్మీ దేవి అలంకరణలో అలాగే శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం (గౌరీ శంకరపురం) లో శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా.. స్థానిక నీలామహాల్ రోడ్ లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో అలాగే పెద్ద వీధిలో వేంచేసి ఉన్న శ్రీ వడ్డపోలామాంబ ఆలయము నందు శరన్నవరాత్రి వేడుకలు ఆరవ రోజుకు చేరుకున్నాయి.. అమ్మవారు పార్వతీదేవి అలంకరణలో శక్తి స్వరూపిణిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పిన్నమనేని నగర్ నక్కల కాలువ గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ నాగ దుర్గ దేవి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6 వ రోజు అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. గుడివాడ –చిన్న ఎరుకపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు 6 వ రోజు సంతాన లక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ & మచిలీపట్నం ప్రగతీల సేవా కార్యక్రమం అభినందనీయం : మంత్రి కొల్లు రవీంద్ర

గుడివాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : మచిలీపట్నంలో అర్సేపల్లి పంచాయతీలో చిట్టి పాలెం గ్రామంలో లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ మచిలీపట్నం సంయుక్త ఆధ్వర్యంలో వనం మనం ప్రతి ఇంటికి ఒక మొక్క అందజేయడం మరియు 100 కుటుంబాలకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా లైన్స్ గవర్నర్ గద్దె శేషగిరి, గాట్ వైస్ చైర్మన్ సి.హెచ్ శ్రీనివాస్ రెడ్డి. డిస్ట్రిక్ సెక్రెటరీ ఎమ్. రామారావు. ఆర్.సి. ఉపద్రష్ట రాంబాబు. జడ్.సి. జి.శివ ప్రసాద్. ప్రగతి అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, జిల్లా నాయకులు రామదేని వేణుబాబు. పి ప్రభాకర్ రావు, సనక సుబ్బారావు. కె.వి రమణ. పి కేశవరావు. ఉరిటి రామారావు, కె. కృష్ణంరాజు. గ్రామస్తులు అమ్మిరెడ్డి శివయ్య, రామదేని రాజా రమేష్. వీర్లంక సూరిబాబు, చండికి ఉపేంద్ర, చండికి రామ్మోహన్రావు, పులి బసవయ్య, కోటప్రోలు సాయిరాం, మల్లంపల్లి మనేందరావురావు, మోకా కృష్ణ, కాగిత నాగరాజు, శ్రీకాకుళం సముద్రాలు, వీరారాఘవయ్య.. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుడివాడను అభివృద్ధి చేసేందుకు ఎక్కడికైనా వెళ్తా : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : నియోజకవర్గ అభివృద్ధి., ప్రజలకు మంచి చేసేందుకు తాను ఎక్కడికైనా వెళ్తానని.. ఢిల్లీ నుండి అమరావతి వరకు.. ప్రతి శాఖలో నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజా వేదికలో మండల పరిషత్ అధికారులు మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశమయ్యారు. ఎన్ఆర్జీఎస్ నిధులతో గ్రామాల వారీగా జరగనున్న అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. అవాంతరాలు లేకుండా వేగవంతంగా అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము సూచించారు. గ్రామాల వారీగా అభివృద్ధి పనుల అంచనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న పల్లె పండుగ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ రూరల్ మండలంలో రూ. 4.37 కోట్లతో 79 సిసి రోడ్లు,రూ. 2.40 కోట్లతో 12 డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని.. రూ. 1.06 కోట్లతో మినీ గోకులం అభివృద్ధి పనులు జరగనున్నాయన్నారు. అలాగే నందివాడ మం॥ లో రూ. 4.30 కోట్లతో 59 సిసి రోడ్లు,రూ. 2.40 కోట్లతో 18 డ్రైనేజీ నిర్మాణ పనులు జరగనున్నాయని తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలో రూ. 10.13 కోట్ల నిధులతో 78 సీసీ రోడ్లు, 22 సీసీ డ్రైన్లు, 87 అభివృద్ధి పనులు జరగనున్నాయన్నారు. జిల్లా పరిషత్, పంచాయతీరాజ్, ఎన్ఆర్ఈఎస్ ఇలా అవకాశమున్న ప్రతి శాఖలో నిధులు సాధించి ప్రజలకు మంచి చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీ నుండి గ్రామాల్లో జరగనున్న 'పల్లె పండుగ' కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ, నందివాడ మండలాల ఎండిఓలు విష్ణు ప్రసాద్, మల్లీశ్వరి, గుడ్లవల్లేరు మండల ఈ.ఓ. పి.ఆర్.డి సారధి, ఏ.ఓ. ఇమ్రాన్, గుడివాడ ఏ.ఈ.పి.ఆర్. సూరిబాబు, ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రామకృష్ణ, ఆర్డబ్ల్యుయస్ ఏ.ఈ. అట్లూరి వెంకటేశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

గుడివాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విశ్వకర్మ కౌశల్ యోజన పథకమును గూర్చి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ పథకమును ప్రవేశపెట్టిన 10 నెలల కాలంలోనే ఆంధ్ర రాష్ట్రంలో 34 వేల పైగా చేతి వృత్తుల వారు లబ్ధి పొందిందని ఇది దేశంలోనే మన రాష్ట్రం లబ్ధిదారుల సంఖ్యలో రెండవ స్థానంలో ఉందని మొదటి స్థానంలో కర్ణాటకలో 84 వేల మంది పైగా చేతివృత్తుల వారు లబ్ధి పొందడం జరిగిందని తెలియజేశారు. దేశంలో 18 రకాల చేతి వృత్తుల ద్వారా కుటుంబాన్ని పోషించుకునే ప్రజలకు మేలు చేకూరే విధంగా ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందని గుడివాడలో కూడా చేతివృత్తులు వారి శిక్షణ నిమిత్తం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎదురుగా శిక్షణ కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని.. ఈ పథకం 2027 వరకు అమలులో ఉంటుందని అర్హులైన చేతివృత్తుల వారు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు యర్రపోతు అర్జున్, విశ్వకర్మ కౌన్సిల్ యోజన పథకం జిల్లా కన్వీనర్ గానుగుల రాజా, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మాకాని జనార్దన్, నందివాడ మండల అధ్యక్షులు వాసుపల్లి రాంప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త కిరణ్, జిల్లా బిజెపి నాయకులు కొత్త చలపతిరావు, బిజెపి నాయకులు కొంపల్లి శ్రీనివాసరావు, సన్మాన ప్రసాదు, కడియం చంద్రశేఖర్, రాజేష్ నాగచారి, గానుగుల భరతరాజు తదితరులు పాల్గొన్నారు.

శాప్ లో విప్లవాత్మక మార్పులు

(మొదటిపేజీ తరువాయి)

ఐఏఎస్, ఐపీఎస్ ల పాత్ర కీలకమని, తిరుపతి జిల్లాలో క్రీడారంగం అభివృద్ధికి మీ సహకారం అవసరమని కలెక్టర్ ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తుందని, దానిలో భాగంగా విద్యాశాఖామంత్రి లోకేష్ పీపీపీ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. క్రీడలకు అనుకూలంగా ఉన్న తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం ఏరియాల్లో క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాలనేది శాప్ లక్ష్యమన్నారు. అలాగే ఖేలో ఇండియా నిధులను ఏపీ క్రీడారంగానికి అధికంగా వినియోగించాలనేది సీఎం చంద్రబాబు ఉద్దేశ్యమని, ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ పోటీల్లో మన రాష్ట్రం నుంచి కూడా క్రీడాకారులు పాల్గొనేలా క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం ఉన్నారన్నారు. తిరుపతి జిల్లాలో శాప్ కు 38ఎకరాలు అవసరముందని, ముఖ్యంగా శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సును అభివృద్ధి చేసేందుకు స్మార్ట్ సిటీ నుంచి కూడా నిధులను కేటాయించాలని కోరారు. తిరుపతి జిల్లాను కబడ్డీ, హాకీ క్లబ్ గా తీర్చిదిద్దాలని మంత్రి లోకేష్ భావిస్తున్నారన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం తిరుపతి స్పోర్ట్స్ విలేజీకి 145 ఎకరాలు కేటాయిస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ భూమిని లేఅవుటుగా మార్చి అమ్మేసిందన్నారు. అలాగే తిరుపతిలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు టీడీపీ ప్రభుత్వం క్రీడాకారులకు ఇచ్చిన భూములు నిరుపయోగంగా ఉన్నాయని, అకాడమీల ఏర్పాటుకు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని శాప్ చైర్మన్ రవినాయుడు కలెక్టరును కోరారు. మోడల్ సెంటర్లను ఎంపిక చేయండి : సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ యువతను క్రీడలవైపు ప్రోత్సహించేందుకు శాప్ చైర్మన్ పదవి దోహదపడుతుందని రవినాయుడిని అభినందించారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ సెంటర్లను తీర్చిదిద్దాలని సూచించారు. క్రీడల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో శాప్ కూడా కీలకంగా వ్యవహరించాలన్నారు. అలాగే క్రీడారంగానికి సమకూర్చాల్సిన నిధుల విషయంలోనూ పూర్తి సహకారమందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, తెలుగు యువత అధికార ప్రతినిధి తోట వాసు, తెలుగుయువత రాష్ట్ర నాయకులు రంజిత్ నాయుడు, శ్రీరాం బాబీ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కట్టుబడిపాలెం లో డ్రైనేజీలలో సిల్ట్ తొలగించే పనులు ప్రారంభం

జి.కొండూరు,అక్టోబరు 8 (వార్తాప్రభ) : "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం, కట్టుబడిపాలెం గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.గ్రామ సర్పంచ్ దొంతాల సత్యవతి ఆధ్వర్యంలో,,గ్రామ పంచాయ తీ కార్యదర్శి ఐ.రామచంద్ర రావు పర్యవేక్షణలో గ్రామమంతటా డ్రైనేజీ లలో సిల్ట్ తొలగించే పనులు జరుగు తున్నాయి.గ్రామంలో జరుగుతు న్న పారిశుద్ధ్య పనుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకుని కాశ్మీర్ అభివృద్ధికి కేంద్రంతో కలిసి రావాలి..

● మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ

గుడివాడ,అక్టోబరు 8 (వార్తాప్రభ) : ఇటీవల హర్యానా మరియు జమ్మూ కాశ్మీర్లో జరిగినటువంటి శాసనసభ ఎన్నికలలో హర్యానాలో స్పష్ట మైన మెజారిటీతో భారతీయ జనతా పార్టీ మూడోసారి విజయదుర్గం ఇచ్చిన సందర్భంలో కష్టపడ్డ ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్తకి భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేసిన ఓటర్ మహాశయులకు ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియచేశారు. జమ్మూ కాశ్మీర్లో మంచి ప్రతిభ కనబరిచి 90 సీట్లు గాని 30 అసెంబ్లీ సీట్లు దైవసం చేసుకున్న భారతీయ జనతా పార్టీ ఆ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) హర్షం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ మీద నమ్మకం మరింతగా పెరిగిందని ఈ ఎన్నికల ద్వారా అది అది స్పష్టమైందని కొనియాడారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు భారతీయ జనతా పార్టీ పట్ల నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల విశ్వాసంతో ఉన్నారని కొనియాడారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకునే కాశ్మీర్ అభివృద్ధికి కేంద్రంతో కలిసి సహకరించాలని సూరే గాంధీ కోరారు.

శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు

హనుమాన్ జంక్షన్,అక్టోబరు 8 (వార్తాప్రభ) : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాపులపాడు మండలం వీరవల్లి షిరిడి సాయిబాబా వారి ఆలయంలో నిర్వహిస్తున్న పూజలలో అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది కుంకుమార్చన నిర్వహించి విచ్చేసిన భక్తులకు అర్చకులు శ్రీనివాసరావు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజలలో కోడేబోయినబాబి రావి ఈశ్వర్, లంక బేబీ సరోజినీ, లంక పద్మశ్రీ,, నందమూరి సంధ్య, పాలడుగు శిరీష, తవ్వ మోహిని, రజిని తదితర భక్తులు పాల్గొన్నారు.

గత జ్ఞాపకాలతో పరవశించిపోయారు..!

●పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

గిద్దలూరు,అక్టోబరు 8 (వార్తాప్రభ) : స్థానిక శ్రీ వివేకానంద ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గత 40 సంవత్సరాల క్రితం విద్యనభ్యసించిన 60 సంవత్సరాలు వయస్సు పైబడిన పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికతో పరవశించి పోయారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కాలేజీలోనే రెండు రోజులు ఓకే వేదికపై కలుసుకొని గత స్మృతులను గుర్తుచేసుకున్న ఈ అరుదై న సంఘటనతో సమ్మేళన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో వారికి విద్య నేర్పిన గురువులపై పూల వర్షం కురిపిస్తూ వేదిక పైకి తీసుకొని వెళ్లడంతో అధ్యాపకులు తమ దగ్గర చదువుకున్న పూర్వ విద్యార్థుల గురుభక్తి పట్ల ఆశ్చర్య చకితులయ్యారు.తమకు చదువు చెప్పిన గురువులు గంజి వీరభద్రయ్య, పి.వి.సుబ్బారెడ్డి, బి.వెంకట్రామయ్య, కె.తిరుపతి రెడ్డి, సంగు సుబ్బారెడ్డి, ఇ.జయ రంగారెడ్డి, యస్.రాఘవరావు, యన్.రామ సుబ్బారెడ్డి, కొప్పు సత్యనారాయణ, కె.రాధాకృష్ణ మూర్తి, జి.వీర రాఘవరావు, జి.శోభ మేడం, సి.వి. యస్. కుమార్, వి.సుబ్బారెడ్డి లను శాలువా, పూలమాల మరియు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. 1980 నుంచి 1984 డిగ్రీ ఫైనల్ ఇయర్ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆటపాటలతో తాము ఒకే చోట కలిసి చదువుకున్న పాత మిత్రుల తో ఆనందంగా గడిపారు.ఎక్కువ సంఖ్యలో దూర ప్రాంతాల నుంచి హాజరైన మహిళలు నిర్వాహకులు ఏర్పాటు చేసిన సౌకర్యాల పట్ల ఎంతో తృప్తి చెందారు.ఆత్మీయ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి గుర్తుగా జ్ఞాపికలు నిర్వాహకులు అందజేశారు. ఆటపాటల తో,పసందైన భోజన సౌకర్యాలతో పూర్వ విద్యార్థులు అందరూ తమ వయస్సును మరిచి ఆనంద డోలికలలో తెలియాడారు.ఈ కార్యక్రమానికి స్థానికంగా ఉన్న కొందరు పూర్వ విద్యార్థులు ఒక టీం గా ఏర్పడి నిర్వహణ కార్యక్రమాలను చక్కగా ఏర్పాటు చేయటం పట్ల సమావేశానికి హాజరైన పూర్వ విద్యార్థులందరూ ఎంతో తృప్తి చెందారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188